ANDHRA JYOTI, VIJAYAWADA. Regd. No. H 543

ఉదయం ★★★ Telephone 4343

చందా రేట్లు

| | ఏజెంటు ద్వారా రూ. పై. | పోస్టు ద్వారా రూ |
|---|---|---|
| ఒక మాసానికి | 3-75 | 5-00 |
| మూడు మాసాలకు | 11-25 | 15-00 |
| ఆరు మాసాలకు | 22-50 | 30-00 |
| సంవత్సరానికి | 45-00 | 60-00 |

వర్క్స్ లేవన్ మేనేజరీ,
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2

# ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు 12/5575

ఆంధ్రజ్యోతి
సచిత్ర వార పత్రిక
★
మీ కుటుంబానికి ఉత్తమ వాంఛిత పాఠనం
వారం వారం తప్పక చదవండి
★
పేజీలు : 64 • వెల : 40 పైసలు

సంపుటి 11 :: సంచిక 183 | విజయవాడ, జనవరి 4, 1971 సోమవారం | 6 పేజీలు :: 12 పైసలు

తెలంగాణా సమస్య

# వచ్చే ఏడాది అసెంబ్లీకి జరిగే ఎన్నికల ప్రాతిపదికపై పరిష్కారం

## ప్రధానికి ప్రత్యామ్నాయ ప్రతిపాదన చేయాలని ప్రజాసమితిలో పలువురి అభిప్రాయం

## "రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేయాలన్న ప్రధాని కుట్రను వమ్ము చేయండి"

### ప్రజాస్వామ్య ప్రతిపక్షాలకు రాజాజీ విజ్ఞప్తి

రేపు జరగనున్నది మధ్యంతరం ఎన్నికలు కాదని, రిఫరెండం మాత్రమేనని స్పష్టీకరణ

మద్రాసు, జనవరి 3—

"లోకసభకు జరగనున్న మధ్యంతరం ఎన్నికలు భగవంతుడు ప్రసాదించిన అవకాశమని ప్రజాస్వామ్య పక్షాల నాయకులు గుర్తించాలని, ఇండియా ఏ రూపంలోను కమ్యూనిజాన్ని కోరడం లేదని స్పష్టంచేయాలని శ్రీ సి. రాజగోపాలాచారి విజ్ఞప్తి చేశారు.

అయన నేడొక ప్రకటన చేస్తూ త్వరలో జరగనున్నది జనరల్ ఎన్నికలాదని, అది రాజ్యాంగాన్ని నిలబెట్టేది, ప్రజల స్వేచ్ఛను హరించి, ప్రజాస్వామ్య వ్యవస్థ వలలో నియంతృత్వాన్ని వెలికొల్పడానికి శ్రీమతి ఇందిరా గాంధి జరుపుతున్న కుట్రను అమోదించరమా? తిరస్కరించరమా? అన్న సమస్యపై రెఫరెండం అని అయన పేర్కొన్నారు.

రాజ్యాంగంపై ప్రధాని దాడిచేస్తున్నారని, ఈ మహత్తర ప్రమాదాన్ని ఎదుర్కొనడానికి ప్రతిపక్షాలు ఉత్సాహంతో, పట్టుదలతో ముందుకువచ్చి ఏకీభావాలను పన్నరించాలని రాజాజీ విజ్ఞప్తిచేశారు.

కనకపి ఎదుట ఏరీతిలో ప్రధాని లోకసభ రద్దుచేసి, తన వ్యూహానికి అనుగుణంగా ఏడాది ముందుగా లోకసభకు జనరల్ ఎన్నికలకు ఉత్తర్వు జారీచేశారని అయన అన్నారు.

దేశ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని, స్వాతంత్ర్యాన్ని పొందిన ప్రముఖులు రూపొందించిన రాజ్యాంగాన్ని ప్రధాని ఇందిరా గాంధి ఒక కాగితం ముక్కగా పరిగణిస్తున్నారని అయన అన్నారు.

కమ్యూనిస్టులు, తదితరుల సహాయంతో రాజ్యాంగాన్ని చింది చిత్త బుట్టలోపారవేయడానికి ఆమె సంకల్పించారని రాజాజీ ఏమర్శించారు.

శ్రీ రాజగోపాలాచారి తన ప్రకటనలో ఇంకా ఇలా పేర్కొన్నారు:

రాజ్యాంగానికి శ్రీమతి ఇందిరా గాంధి వల్ల ఏర్పడిన ప్రమాదాన్ని ప్రతిపక్షాలు దాటడానికి ప్రజాస్వామ్య పక్షాలన్ని సమైక్యం కావాలని విజ్ఞప్తిచేస్తున్నాను. ఎవరూ కొరకుండా వచ్చిన ఈ పొరాటంలో ప్రతిపక్షాలు తమ విభేదాలను విస్మరించి రాజ్యాంగాన్ని కాపాడడమే ప్రజల లక్ష్యమని విశ్వసిం దారి".

### 20 లక్షల మంది కొత్త ఓటర్లు

ఆంధ్రప్రదేశ్‌లో ఓటుచేసే సూచన

హైదరాబాద్, జనవరి 3— లోకసభకు జరిగే మధ్యంతరం ఎన్నికలలో పాల్గొనడం ఎన్నికలలో కంటే ఆంధ్రప్రదేశ్‌లో 20 లక్షల మంది ఎక్కువ ఓటర్లు తమ ఓటింగ్ హక్కును వినియోగించుకుంటారు.

రాష్ట్రంలో 1967లో 2 05 కోట్ల మంది ఓటర్లు ఉంటే ఇప్పుడు 2 25 కోట్లమంది అన్నట్టు అధికార లెక్కలద్వారా తెలుస్తున్నది. జనవరి 15 వ తేదీవరకు కొత్త ఓటర్లను చేర్చుకొనడానికి చీఫ్ ఎలెక్షన్ కమిషనర్ నిర్ణయించిన దృష్ట్యా ఓటర్ల సంఖ్య ఇంకా పెరగవచ్చు.

రెండు రోజులు జరిపేటట్లయితే మధ్యంతరం ఎన్నికలు జరపడం ఒక సమస్య కాదని రాష్ట్ర అధికారులు భావిస్తున్నారు. రేపు ఢిల్లీలో జరిగే రాష్ట్ర ఎన్నికల అధికారుల సమావేశంలో ఈ సమస్యను చర్చిస్తారు.

శాస్త్రీయ అంతరాల ప్రకారం 29 వేల పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తారు. గతఎన్నికలకంటే అయిదు వేల కేంద్రాలు ఎక్కువ.

ప్రతి 8 వందలమంది ఓటర్లకు ఒక పోలింగ్ బూత్ ఉంటుంది. గత సాధారణ ఎన్నికలలో 9 వందల మందికి ఒకపోలింగ్ బూత్ ఏర్పాటు చేశారు.

ఓటు చేయడానికి ఏ ఓటరు రెండు కిలో మీటర్ల దూరం కంటే నడవవలసిన అవసరం లేకుండా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుచేస్తారు. గత ఎన్నికలలో మూడు మైళ్ల దూరం మించకుండా ఏర్పాటు చేశారు.

లోకసభకు మాత్రమే ఎన్నికలు జరుగుతున్నందున ఎక్కువ మంది పోలింగ్ సిబ్బంది అవసరం వుండదు ప్రతి పోలింగ్ కేంద్రంలోను ఇప్పుడు పదుగురు మాత్రమే వుంటారు. కొద్ది వ్యవధిలో ఎన్నికలు జరపవలసినందున వ్యయం ఎక్కువ కావచ్చు. కనీసం 50 లక్షల రూపాయలు వ్యయం అవుతుందని అంచనా వేస్తున్నారు.

సమర్థవంతంగా పనిచేయడానికి వీలుగా రాష్ట్ర, కేంద్ర ఎన్నికల కార్యాలయాన్ని పటిష్టం చేశారు.

### పశ్చిమ బెంగాల్‌లో పదీ వ్యాపారి హత్య

కలకత్తా, జనవరి 3— ఇక్కడకు 31 కిలోమీటర్ల దూరంలో వున్న 24 పరగణాల జిల్లాలోని బరాసాత్ వద్ద గుప్తా తెలియని వ్యక్తులు కొందరు గతరాత్రి మధ్యయస్కుడైన వడ్డీ వ్యాపారిని పొడిచి చంపివేశారు.

దర్యాప్తు కొనసాగుతున్నది. గతరాత్రి వరకు ఎవరినీ అరెస్టుచేయలేదని పోలీసులు తెలియజేశారు.

### జనవరి 17నాటికి అభ్యర్థుల జాబితా

తమిళనాడు పాతకాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు నిర్ణయం

మద్రాస్, జనవరి 3— లోకసభ ఎన్నికల సందర్భంగా పాతకాంగ్రెస్ అభ్యర్థుల జాబితా జనవరి 17 వ తేదీనాటికి తయారు చేయాలని తమిళనాడు ప్రతిపక్ష కాంగ్రెస్ నిర్ణయించింది. ఆరోజు పార్టి పార్లమెంటరీ బోర్డుకు ఈ జాబితాను సమర్పిస్తారని కార్యదర్శి శ్రీ వి. రామచంద్రన్ వెల్లడించారు.

రాష్ట్ర కాంగ్రెస్ రెండు రోజుల కార్యవర్గ సమావేశం తిరువారూర్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ జనవరి 11 నాటికి జాబితా తయారు చేయాలని లోగడ చేసిన నిర్ణయానికి విరుద్ధమైన నిర్ణయం కాదని అయన అన్నారు. బోర్డు ఆరోజు సమావేశమై జాబితా అప్పుడే సమర్పించగలదని అయన చెప్పారు.

39 స్థానాలకు పార్టి పోటీ చేస్తుందా అని అడుగగా, శ్రీ కామరాజ్ ఇతర పార్టీలతో చర్చలు జరుపుతున్నారని, ఎవ్వరితో జనవరి 17 వ తేదీ నాటికి తెలుస్తుందని అయన అన్నారు.

### "అప్రమత్తులై వుండాలి"

కొత్త కాంగ్రెస్‌వారికి శ్రీ బ్రహ్మానందరెడ్డి విజ్ఞప్తి

"ఆంధ్రజ్యోతి" (పత్రికి)

హైదరాబాద్, జనవరి 3—. వచ్చే మధ్యంతరం ఎన్నికలలో ఆంధ్రప్రాంతంలో పాత కాంగ్రెసు, కొత్త కాంగ్రెసుకు తీవ్ర ప్రతిపత్తిన ఇవ్వనున్న దృష్ట్యా, తెలంగాణాలో ప్రత్యేక రాష్ట్ర వాదులతో జతకడవలసి వున్నందున కొత్త కాంగ్రెసుకు వున్న అవకాశాలను గురించి వేటి సాయంత్రము ఇక్కడి ప్రదేశ్ కొత్త కాంగ్రెస్ కార్యవర్గం సమావేశం చర్చించింది.

పార్టీ కార్యకర్తలు జాగరూకులై వుండాలని, ఎన్నికలలో అధికార కాంగ్రెస్ సమైక్యశక్తిని ప్రదర్శించాలని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి హెచ్చరించినట్లు తెలుస్తున్నది ఇదే విధ్యుక్తాత్మక శక్తి కాగలదని అన్నారని తెలుస్తున్నది.

పార్టీ విశాల ప్రయోజనాల దృష్ట్యా అభ్యర్థుల ఎన్నికపై పోట్లాడుకోవద్దని కూడా అయన కోరారు.

ఈ సమావేశం మూడు గంటలసేపు జరుగుతుంది. సమావేశానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, జిల్లా పరిషత్ అధ్యక్షులు కూడా హాజరైనారు.

### దులీప్ ట్రోఫీ

తూర్పు మండలం జట్టు ఫైనల్స్‌కు చేరిక

కలకత్తా జనవరి 3— గత సంవత్సరం రన్నర్స్ అప్‌గా వచ్చిన ఉత్తర మండలం జట్టును మొదటి ఇన్నింగ్స్ లీడ్ తోనే మొట్ట మొదటి సారిగా ఓడించి తూర్పు మండలం జట్టు దులీప్ ట్రోఫి ఫైనల్స్‌కు చేరుకుంది

పశ్చిమ మండలంచే 6 వికెట్లకు 107 పరుగులు

బొంబాయి, జనవరి 3— దులీప్ ట్రోఫీ మైచ్‌లో మూడు రోజుల ఆటలో రెండవ రోజు సోమ అట ముగిసే సమయానికి పశ్చిమ మండలం జట్టు 6 వికెట్ల నష్టానికి 107 పరుగులు చేసింది.

దక్షిణ మండలం జట్టు మొదటి ఇన్నింగ్సులో 371 పరుగులు చేసింది.

మైసూరు నుంచి జరుగుతున్న ఎగుమతులు 1973-74 నాటికి మూడురెట్లు పెరుగుతాయి

### ఎగుమతి లక్ష్యాల సాధనకు కృషి

ప్రోత్సాహకమండలి సర్వే జరపగలదట

న్యూఢిల్లీ, జనవరి 3 — సంవత్సరానికి 250 కోట్ల వరకు ఎగుమతులు చేయాలన్న లక్ష్యసాధనకు వీలుగా ఇంజనీరింగ్ ఎగుమతి ప్రోత్సాహక మండలి స్వదేశ పారిశ్రామికోత్పత్తి శక్తి గురించి, ఎగుమతి మార్కెట్లను సర్వే చేయగలదని తెలుస్తున్నది.

ఏయే రంగాలలో ఉత్పత్తి శక్తి అంచనాలకు తక్కువగా వున్నదో తెలుసుకొనడానికి సర్వే ఉపయోగపడుతుందని మండలి చైర్మన్ శ్రీ రౌనక్ సింగ్ చెప్పారు.

### లోకసభ ఎన్నికలలో యువకులకు స్థానాలు

ఎక్కువ ఇవ్వాలని పాత కాంగ్రెసు నాయకులకు తెలంగాణా యువజన సంఘం విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" పత్రికి) హైదరాబాద్ జనవరి 3—

లోకసభ మధ్యంతరం ఎన్నికలలో తెలంగాణా ప్రాంతంలో పాత కాంగ్రెస్ అభ్యర్థుల తరపున పనిచేయడానికి 2 500 మంది వలంటీర్లను సమీకరించాలని నిన్న ఇక్కడ సమావేశమైన తెలంగాణా పాత కాంగ్రెస్ యువజన సంఘ కార్యవర్గం నిర్ణయించింది.

సంఘ అధ్యక్షుడు శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. మధ్యంతరం ఎన్నికలలో పోటీ చేయడానికి పిల్లలు సంతమంది యువక నాయకులను ఎన్నిక చేయడంలో తమ పలుకుబడిని వినియోగించాలని కేంద్ర నాయకుడు శ్రీ ఎస్. సంజీవరెడ్డికి సమావేశం విజ్ఞప్తి చేసింది.

యూత్ కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో రేపు శ్రీ సంజీవరెడ్డి ప్రసంగిస్తారు

### సింహళం ప్రధానన్యాయమూర్తి

మద్రాసు, జనవరి 3— సింహళం ప్రధాన న్యాయమూర్తి శ్రీ హెచ్. ఎన్. జి. ఫెర్నాండో నేటి ఉదయం కొలంబోనుంచి ఇక్కడికి వచ్చారు.

అయన నేటి సాయంత్రం ఇక్కడినుంచి బయలుదేరి ఢిల్లీ వెళతారు. అయనఅక్కడ రేపు ప్రారంభం కానున్న కామన్వెల్త్ న్యాయశాస్త్ర మహాసభలో పాల్గొంటారు.

### ఇందిరా గాంధి సూచనలపై కార్యవర్గం చర్చ కొనసాగింపు

("ఆంధ్రజ్యోతి" పత్రికి) హైదరాబాద్, జనవరి 3—

తెలంగాణా సమస్య పరిష్కారానికి ప్రధాని సూచించిన ప్రతిపాదనలను గురించి ప్రజాసమితి కార్యవర్గం నేడిక్కడ అసంపూర్తిగా చర్చించింది.

ఈ చర్చలలో ప్రధాని ప్రతిపాదనలను తిరస్కరించినట్లు కాకుండా 1977 లోగాక 1972 లో అసెంబ్లీకి జరిగే ఎన్నికలలో ఎన్నికైన తెలంగాణా అభ్యర్థులలో మూడింట రెండు వంతుల మంది ప్రత్యేక రాష్ట్రాన్ని కోరితే దానికి ప్రధాని అంగీకరించాలన్న ప్రత్యామ్నాయ ప్రతిపాదన చేయాలన్న అభిప్రాయం పలువురు వెలిబుచ్చినట్లు తెలుస్తున్నది.

ప్రధాని ప్రతిపాదనలను గురించి తెలంగాణా ప్రజాసమితి కార్యవర్గం నిన్న మధ్యాహ్నంనుంచి గతరాత్రి పొద్దుపోయే వరకు, నేటి ఉదయంనుంచి మధ్యాహ్నం వరకు తీవ్రంగా చర్చించింది.

ఈ చర్చలలో ఇప్పటికి 30 మంది పాల్గొన్నారు. చర్చ ఇంకా ముగియలేదు. కాగా సాయంత్రం సమావేశమై చర్చకొనసాగిస్తుంది.

ప్రధాని మాదించినట్టు 1977 లో తెలంగాణా సమస్యను పరిష్కరించే విషయంలో ఆ ప్రతిపాదనలకు చర్చ జరపడం విడ్డూరమని పలువురు సభ్యులు అభిప్రాయపడినట్టు తెలుస్తున్నది.

1971లో కాక 1972 లో అసెంబ్లీకి జరిగే ఎన్నికలలో ఎన్నికైన తెలంగాణా ప్రాంతం సభ్యులలో మూడింట రెండు వంతుల మంది ప్రత్యేక రాష్ట్రాన్ని కోరిన విషయంలో అందుకు కేంద్రం అంగీకరించాలని కొంతమంది ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు చేసినట్లు తెలుస్తున్నది.

ఈ ప్రత్యామ్నాయ ప్రతిపాదనలను గురించి ప్రధానితో చర్చించడానికి అవసరమైతే ఒక ఉపసంఘాన్ని నియమించాలని కూడా కొంతమంది సూచించినట్లు తెలుస్తున్నది.

ఇంతవరకు జరిగిన చర్చలలో తెలంగాణా యునైటెడ్ ఫ్రంట్ అధ్యక్షుడు శ్రీ వి. వి. రావు, అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ మూకల రామచంద్రారెడ్డి పాల్గొనలేదు.

### పశ్చిమ బెంగాల్‌లో చలిగాడ్పులకు ఆర్గురి మృతి

కలకత్తా, జనవరి 3— పశ్చిమ బెంగాల్‌లో రెండు జిల్లాలలో కడచినవారంలో తలిగాడ్పులవల్ల ఆర్గురు మరణించారు.

అందులో అయిదుగురు మిద్నాపూరు జిల్లాకు చెందినవారు. ఆరవవారు నాడియా జిల్లాకు చెందిన వ్యక్తి.

### కొత్త కాంగ్రెస్ ఓటమికై పాత కాంగ్రెస్ సంసిద్ధత

రాష్ట్రంలో ఉభయ పార్టీల అభ్యర్థుల విజయంకోసం శ్రీ సంజీవరెడ్డి-రంగాల పర్యటన

("ఆంధ్రజ్యోతి" పత్రికి) హైదరాబాద్, జనవరి 3—

వచ్చే మధ్యంతరం ఎన్నికలలో కొత్త కాంగ్రెసును ఓడించడానికి తమ పార్టీ అన్ని ప్రయత్నాలు చేసుకుంటున్నదని పాత కాంగ్రెసు నాయకుడు శ్రీ నీలం సంజీవరెడ్డి నేడిక్కడ ప్రకటించారు. "యుద్ధానికి కత్తులు నూరుతున్నాం" అని అయన చెప్పారు.

మధ్యంతరం ఎన్నికలలో పార్టీ విజయావకాశాలను గురించి నేడు రోజలా శ్రీ సంజీవరెడ్డి జిల్లా కార్యకర్తలతో సుదీర్ఘమైన చర్చలు సాగించారు. తరువాత అయన పత్రికల వారితో మాట్లాడుతూ, "యుద్ధ రంగానికి కత్తులు నూరుతున్నాం" అని చెప్పారు.

పార్టి అభ్యర్థుల విజయం కోసం తాను ఎక్కువ కాలాన్ని రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో పర్యటించడానికి వినియోగించదలచినట్లు అయన తెలిపారు.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పెండేకంటి వెంకటరమణయ్య స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, ఎస్. ఎస్. పి. నాయకులు కలసుకొని రాష్ట్ర స్థాయిలో ఎన్నికల సన్నద్ధతపై చర్చించారు. తుదిదాకా మిత్రులుగానే వుంటామని శ్రీ సంజీవరెడ్డి ప్రకటించారు.

పాత కాంగ్రెసు, స్వతంత్ర పార్టీల అభ్యర్థుల తరపున సహకారాన్ని అర్థిస్తూ, తాను ప్రొఫెసర్ రంగాతోకలిసి సంయుక్త పర్యటన జరుపనున్నామని శ్రీ సంజీవరెడ్డి ప్రకటించారు.

రద్దు అయిన లోకసభలోని తమ పార్టీ సభ్యులు తిరిగి పోటీచేయడానికి అవకాశం కల్పించాలని, ఈ పార్టీల మధ్య స్థూలంగా అభిప్రాయం కుదిరినట్లు శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

తాను మాత్రం ఎన్నికలలో పోటీ చేయబోవడం లేదని పునరుద్ఘాటిస్తూ, పార్టీ అగ్రనాయకులు పోటీచేసేటట్లు పార్టీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేయాలని తాను అభిప్రాయపడుతున్నానని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

### అయిదు స్థానాలలో కేరళ కాంగ్రెస్ పోటీ

రాష్ట్ర కార్యవర్గం నిర్ణయం

కొట్టాయం, జనవరి 3— మధ్యంతరం ఎన్నికలలో అయిదు లోకసభ స్థానాలకు తమ అభ్యర్థులను నిలబెట్టాలని కేరళ కాంగ్రెసు రాష్ట్ర కార్యవర్గం నిన్న నిర్ణయించింది.

కేరళ కాంగ్రెసు కమ్యూనిస్టేతర ప్రజాస్వామ్య పార్టీలతో పొత్తుకు ప్రధానంగా వ్యతిరేకిస్తుంది. అది వీలుకానప్పుడు పీస్లి వర్గాలకు సహకారం అందిస్తుందని పార్టి చైర్మన్ శ్రీ కె. ఎమ్. జార్జి పత్రికా విలేకరులతో చెప్పారు.

ప్రజాస్వామ్య పార్టీలతో పొత్తు కోరితే ఈ అయిదు స్థానాలలో దేనినైనా వదలుకుంటారా అని ప్రశ్నించగా ఈ అయిదు స్థానాలు తమకు బలమైనవిగా భావిస్తున్నామని అందువల్ల వీటిని తగ్గించే అవకాశం వుండదని అయన చెప్పారు.

మీవేవండీ... మీకు అవందం ఇచ్చేవండీ!

ఎంతో మృదువైన, ఎంతో ఊరట గూర్చే. వర్జీనియా పొగాకుల మేలైన మిశ్రమం.

విస్కౌంట్
ఫిల్టరు సిగరెట్లు

ఎస్క్వైర్ త్రాగండి, విదేశ ద్రవ్యం ఆదాచేయండి.
విదేశ ద్రవ్యపు టాదాయే విదేశ ద్రవ్యపు టార్జన.

58 పై
10 కి

గోలెన్ టొబాకో కం. ప్రైవేట్ లి., బొంబాయి-56
భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ

GT (E)-5 TEL

1971 జనవరి 4 సోమవారం
శ్రీ సాధారణనామ సంవత్సర పుష్య శు॥ అష్టమి
అష్టమి: రా॥ 8-38 రేవతి: తె॥ 4-08
వర్జ్యం: సా॥ 4-39 నుంచి 6-11 వరకు

1971 జనవరి 5 మంగళవారం
శ్రీ సాధారణనామ సంవత్సర పుష్య శు॥ నవమి
నవమి: రా॥ 8-01 అశ్విని: రా॥ 8-23
వర్జ్యం: రా॥ 11-37 నుంచి 1-03 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

# పుస్తక పఠనాసక్తి

పాశ్చాత్య దేశాలతో పోల్చితే గ్రంథ ప్రచురణ విషయంలో మనం చాలా వెనుకబడి వున్నాము. ఇంత విశాల దేశానికి, ఇంత జన సంఖ్య కలిగిన దేశానికి తగినంత పుస్తక ప్రచురణ పరిశ్రమ మనకు లేదు. విద్యావంతుల శాతం — తిరిగి పాశ్చాత్య దేశాలతో పోల్చితే — తక్కువే నని కోండి. కాని, విద్యావంతుల సంఖ్యకు తగినంతగానైనా పుస్తక ప్రచురణ పరిశ్రమ అభివృద్ధికాలేదు.

ఇందుకు ఒక ముఖ్య కారణం— మన దేశంలో పుస్తకాలను చదివే అలవాటు తక్కువ. కొని చదివే అలవాటు మరీ తక్కువ. పెక్కుమంది కాలేజీ నుంచో, హైస్కూలు నుంచో చదువు ముగించి బయటకు రాగానే పుస్తకాలతో ప్రమేయం తీరిపోయిందని భావిస్తారు. పుస్తకాలను చదవడం, తమ విజ్ఞానాన్ని పెంపొందించుకొనడం, ముఖ్యంగా అధునాతన విజ్ఞానాభివృద్ధితో ఎప్పటికప్పుడు పరిచయాన్ని కొనసాగిస్తూ పోవడం జీవితాంతం వరకు జరగవలసిన కర్తవ్యంగా వారు భావించరు.

పుస్తకాలు చదివేవారికైనా, కొని చదవాలనే తహతహ వుండదు. చాలమంది ఎవరివద్ద నుంచో పుస్తకం తెచ్చి చదువుకోవడంతోనే సరిపెడతారు. ఇంటిలో తమ తాహతుకు తగినట్టుగానైనా, ఒక చిన్న లైబ్రరీని అమర్చుకొనడం అవసరమని వారికి తోచదు. పుస్తకం కొనడం దండుగమారి పనిగానే వారికి తోస్తుంది.

పుస్తకాల ధరలు హెచ్చుగా వుంటున్నవనేది, మన దేశంలో అధిక సంఖ్యాకులు చాలీచాలని రాబడులతో బాధపడుతున్నవారనేది నిజమే కాని, ఇది కూడా అసలు కారణంకాదు. ప్రతి వారం చలన చిత్ర వినోదానికి ఎంత ఖర్చుకైనా, వెనుదీయని వారు పుస్తకాలు కొనడం వద్దకు వచ్చేసరికి ముందు వెనుక చూస్తారు.

పుస్తక పరిశ్రమ అభివృద్ధిచెందక పోవడానికి మన దేశంలో గ్రంథపఠన నాసక్తి తక్కువ కావడం ఒక కారణం కాగా, పుస్తకాల ధరలు నానాటికి పెరిగిపోవడం కూడా ఇంకొక కారణం కాదని మా అభిప్రాయం కాదు. ప్రస్తుతం దేశంలో కాగితానికి కరువు ఏర్పడింది. దీని కారణంగా కాగితం ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ముద్రణ ఖర్చులు కూడా పెరిగిపోతున్నాయి. అందువల్ల పుస్తకాల ధరలను పెంచక తప్పడం లేదు.

ఇటీవల మద్రాసులో నాలవ జాతీయ పుస్తక ప్రదర్శనానికి ప్రారంభోత్సవం చేస్తూ కేంద్ర విద్యా మంత్రి డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు ఈ సమస్యకు ఒక పరిష్కార మార్గం సూచించారు. పాఠకుల సంఖ్య పెరిగితే పుస్తకాల ధరలు తగ్గుతాయి. అందుచేత పాఠకుల సంఖ్య పెరిగేట్టుచేయడానికి, ప్రజలలో గ్రంథ పఠనాసక్తిని— దీన్ని డాక్టర్. రావు "బుక్-మైండెడ్ సెన్స్" అన్నారు— పెంపొందించడానికి తీవ్ర కృషి జరగాలి.

ఇందుకు కనీసం ఆంధ్రప్రదేశ్‌లో ఇంతవరకు సరియైన కృషి జరగలేదనే చెప్పాలి. మన ప్రచురణకర్తలు మొదటినుంచి ఒక తప్పుదారి త్రొక్కడం జరిగింది. వారి దృష్టి ఎంతసేపు లైబ్రరీలపైనే. లైబ్రరీలు తమ ప్రచురణలను కొంటే వారికి చాలు. ఇందువల్ల వారు విడి కొనుగోలుదార్లను అలక్ష్యం చేయడం, విడి కొనుగోలుదార్ల తాహతుకు మించిన ధరలు పెట్టడం జరిగింది. మన ప్రచురణ పరిశ్రమ విస్తరించకపోవడానికి, ప్రస్తుతం అది తీవ్రమాంద్యంలో పడిపోవడానికి ఇదొక కారణమే.

ప్రజలలో పుస్తక పఠనాసక్తిని పెంపొందించి, వారికి చౌకలో ఉత్తమ గ్రంథాలను అందజేసే ఆశయంతో నేషనల్ బుక్ ట్రస్టు పనిచేస్తున్నది. ఇది ప్రశంసనీయమైన కృషి చేస్తున్న మాట నిజమే. ఇటీవల ఈ సంస్థ జాతీయ స్థాయిలో పుస్తక ప్రదర్శనలను ఏర్పాటుచేసి ప్రజలను గ్రంథపఠనాసక్తులుగా చేయడానికి కూడా కృషి చేస్తున్నది. మద్రాసులో ప్రస్తుతం నడుస్తున్న ప్రదర్శనం ఈ సంస్థ ఆధ్వర్యానే జరుగుతున్నది.

కాని, ప్రజా బాహుళ్యంలో గ్రంథ పఠనాసక్తిని కలిగించడం ఏ ఒక్క సంస్థగాని నెరవేర్చగల కర్తవ్యం కాదు. ప్రభుత్వ కృషి కొంతవరకే. ఎక్కువ భాగం ప్రయివేటు రంగమే చేయాలి. చౌక ధరలకు పుస్తకాలను ప్రచురించడం, ఆధునిక పద్ధతులలో, ఆకర్షణీయంగా ముద్రించడం, సమర్థులే సవారిచేత ప్రజలకు కాలక్షేపానికి పనికి వచ్చేవి కాక, విజ్ఞానాభివృద్ధికి ఉపయుక్తమైన ఉత్తమ గ్రంథాలను రచింపజేయడం, పుస్తకాలను వెదుక్కుంటూ పాఠకులు రావాలని ఆశించకుండా ఆధునిక రీతులలో మార్కెటింగ్‌ను అభివృద్ధిచేయడం — ఇవన్నీ మన ప్రచురణ కర్తలు దీక్షగా నిర్వర్తించవలసిన పనులు. సరియైన పద్ధతులలో ప్రచురణ పరిశ్రమ లోనివారు కృషిచేస్తే ప్రజలలో గ్రంథ పఠనాసక్తిని పెంపొందించడం కష్టమైన పని కాదు.

## బీహార్‌లో కొత్త కాంగ్రెసు అభ్యర్థులు

పి. సి. సి. ఎన్నికల సంఘం పరిశీలన

పాట్నా, జనవరి 3 — లోకసభ మధ్యంతరం ఎన్నికలకు అభ్యర్థుల నిర్ణయంలో అనుసరించవలసిన విధానాలపై వివిధ జిల్లా కమిటీలు పంపిన సిఫారసులను గురించి బీహార్ కొత్త పి. సి. సి. ఎన్నికల సంఘం చర్చించింది.

ఈ సమావేశం బీహార్ పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ ఎ. పి. శర్మ అధ్యక్షతన జరిగింది.

ఈ సమావేశానికి ఎన్నికల సంఘం సభ్యులతో పాటు కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా, కేంద్ర తక్కువ కాల మంత్రి శ్రీ జగజీవన్ రామ్, కార్మిక శాఖ సహాయ మంత్రి శ్రీ రాజారామ్ దూబే, ఇరిగేషన్ శాఖ ఉపమంత్రి శ్రీ విద్యేశ్వర్ ప్రసాద్, కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సభ్యుడు శ్రీ డి. ఎన్. తివారి ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరైనారు.

అభ్యర్థుల ఎంపికలో పి. సి. సి. సిఫారసులు కేంద్రానికి జనవరి ఆఖరున లేదా ఫిబ్రవరి మొదటి వారంలోపల అందుతాయని శ్రీ శర్మ చెప్పారు.

## యు. పి. ప్రజాస్వామ్య పక్షాల ఫ్రంట్‌కు 70 స్థానాలు

పాత కాంగ్రెసు పి. సి. సి. అధ్యక్షుని ఆశాభావం

లక్నో, జనవరి 3 — ఉత్తరప్రదేశ్‌లో త్రికోణాస్త్ర పథకం అమ్యంతమైన 70 స్థానాలు గెలుచుకోనగలదని పాత కాంగ్రెసు పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ బనారసీదాస్ నిన్న చెప్పాడు.

రద్దుఅయిన లోకసభలోని ఎనుగురు సభ్యులు పూర్వపు వియోగకవరాలనుంచి పోటీచేయగలరని ఆయన అన్నాడు.

ఎంద పార్టీలకు ఏర్పడ్డ కేటాయింపుకు 1969 మధ్యంతరం ఎన్నికల ఎంపికలు ప్రాతిపదిక కాలేవని ఆయన అన్నారు.

ఐక్యసంఘటన పార్టీ నాయకులు సమావేశమై వియోగకవర్గాలవారీగా పరిస్థితిని సమీక్షించి, అభ్యర్థులను నిర్ణయించగలరని శ్రీ దాస్ చెప్పాడు.

ఐక్యసంఘటన ఏర్పడకముందే ప్రత్యామ్నాయ ప్రణాళిక నిర్ణయించాలనడం గుర్రంముందు బండిని పెట్టడమే కాగలదని ఆయన అన్నారు.

ఓటింగ్ సిద్ధాంత ప్రాతిపదికపై వుండగలదని శ్రీ దాస్ చెప్పాడు.

## 20 వ శతాబ్దపు సోషలిజంపై గోష్ఠి

హైదరాబాద్, జనవరి 3—20 వ శతాబ్దపు సోషలిజం అన్న అంశంపై కల్చరల్ సీడం ఇండియన్ కమిటీ హైదరాబాదు బ్రాంచి మొదట ఏర్పాటు చేసిన గోష్ఠికి ఉస్మానియా యూనివర్సిటీ ఎకనామిక్స్ శాఖకు చెందిన శ్రీ కోటయ్య అధ్యక్షత వహించాడు.

గోష్ఠిలో శ్రీ ఎస్. ఇ. అబ్రాహ్, శ్రీ మాచిరెడ్డి వెంకటరంగయ్య, రాష్ట్ర మాజీ మంత్రి శ్రీ వి. బి. రాజు పాల్గొన్నారు. శ్రీ ఇ. ఇన్నయ్య నిర్వహించిన సమర్పణచేశారు.

# నా జీవన నౌక—71

# "శాసనమండలిలో నా సభ్యత్వం పూర్వాపరాలు"

శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య

ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత కర్నూలులో పార్టీ నాయకత్వం కొరకు శ్రీ దేవర అధ్యక్షతలో అభిప్రాయసేకరణ జరిగింది. ఆ సమయంలో మంత్రిగానున్న గోపాలరెడ్డిగారు, ఉపముఖ్యమంత్రిగా వున్న సంజీవరెడ్డి పోటీచేయనున్నారని వీరిద్దరు సన్నిహితులు, వరప్రసాదం గొప్పవిషయాలను చూపుకొంటున్నవారు. ఈ పోటీలో తన పంచుకునకు తన వెంకట్రావుగారు ఎంత తహతహపడినా పార్టీలోని పక్షాల ప్రోత్సాహం లేనందువల్ల తన్నివారి అయింది. సంజీవరెడ్డిగారు మెజారిటీ అభిప్రాయం ప్రకారం నాయకులయ్యారు. గోపాలరెడ్డి అయనను అభినందించారు. సంజీవరెడ్డిగారు పనిగట్టుకొని గోపాలరెడ్డిగారి సహాయ సంపత్తిని అరికట్టారు.

ఈ పరిణామాన్ని నేను పండితులతో వుండి పత్రికలలో చదివాను. వెంటనే గోపాలరెడ్డిగారికి ఉత్తరం వ్రాశాను. అయనకు, నాకు వున్న స్నేహాన్ని పురస్కరించుకొని అందులో, "మీ తమ్ముని అయిన మీ అయినా భావించిన ఔదార్యపూరితమైన సంస్కారం మీలో వున్నందుకు అభినందిస్తున్నాను. పంజాబ్‌లో శ్రీ భార్గవ మంత్రివర్గంలో శ్రీ సాధార్, శ్రీ సాధార్ మంత్రివర్గంలో భార్గవ, భగ్రీల్ మంత్రివర్గంలో ట్రీ వున్న పాంథ్‌పదాయాన్ని పురస్కరించుకొని సంజీవరెడ్డిగారి అభ్యర్థిని మంత్రిగా చేరవలసిందిగా నేను మిమ్మలను కోరుకున్నాను అని వ్రాశాను.

వారిమంది ప్రత్యుత్తరం కూడా అందుకున్నాను. ఆ తరువాత ఆంధ్రప్రదేశ్ అవతరణోత్సవానికి వచ్చినప్పుడు మిత్రుడు వెంకట్రావుగారితో ఈ విషయం సంప్రతించింది. సంజీవరెడ్డి, గోపాలరెడ్డిగార్లకు సన్నిహితత్వం కలుగజేయడానికి ప్రత్యేక శ్రద్ధవహించవలసిందిగా చెప్పాను. "ఇప్పుడు ఈ స్థితిలో అటి ప్రయత్నంచేయడానికి నాకు లేదనే అన్నాడు. ఇది వరకే ఉత్తరం వ్రాశానుకనుక మరొక వారి గోపాలరెడ్డిని కలిసి మాట్లాడవలసిందిగా" చెప్పాడు. శ్రీ ఆనాడు గోపాలరెడ్డిగారిని కలసి రెండు, మూడుగంటలు ముచ్చటించాను మిత్రుడు చూగంటి అంకిబాబుగారు కూడా నాతో వున్నారు. నేను వుండగానే ఆయన మంత్రిత్వంలో చేరవలసిందని గట్టిగా హెచ్చరించడానికి కాసనసభా సభ్యులు శ్రీయుతులు లక్ష్మన్న, వేమారెడ్డి, దంగల్ రాయనాయుడు విచ్చారు. ఆయనను మంత్రిగా చేరవలసిందిగా సంజీవ నిహాల్ సింగ్, గోవింద వల్లభంత్, అబ్దుల్ కలామ్ ఆజాద్ గార్లు సంప్రతించిన తరువాత సంజీవరెడ్డిగారి మంత్రివర్గంలో చేరారు గోపాలరెడ్డిగారు మంత్రివర్గం స్వీకరించడాన్ని గురించి కొందరు విమర్శించారు. మూలనంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి, సౌభాగ్యానికి కోడ్రదడానికి పీఠ మంత్రిత్వం అంగీకరించారని ఆంధ్రప్రజలు ఆనందించారు. కాంగ్రెసు ప్రముఖులందరు సంతోషించారు.

### కౌన్సిల్ ఎన్నిక

వెంటనే ఈ శాసనసభ ఎన్నికలు తరువాతి వచ్చిన పార్లమెంటు ఎన్నికలలో అభ్యర్థిగా శ్రీ మండలి వెంకట కృష్ణారావును కాంగ్రెసువారు నిలిపారు.

నేను అహర్నిశలు కృష్ణారావుగారి జయానికి శ్రమ చేశాను. అసెంబ్లీ సభ్యులు కాసనసభా సభ్యులకు ఎన్నికోసం నేను అనగా నేను శ్రీ కృష్ణారావుతో కలిసి సంజీవరెడ్డిగారిని చూడడానికి వెళ్ళాను. రమణయ్యరాయుడుగారు వారి పినతండ్రి శ్రీ బాబూరావు (బి. ఎ. బి. ఎల్.) కు కౌన్సిల్ సభ్యత్వం యివ్వాలని శ్రీ తంగల్లి రావు ఎగ్జిగా నిలిచింది కాసనసభ్యుల సంఖ్యకాదు పిటిషన్ సంజీవరెడ్డిగారిని చూడడానికి అక్కడకు వచ్చి వున్నారు.

నేను వెళ్ళగానే సంజీవరెడ్డిగారు లేచి "అన్నగారూ, దయచేశారా, కులాసా అని అన్నారు. కూర్చుని మాట్లాడుతూ రమణయ్య నాయుడు గారు విషయాన్ని అర్థంచేసుకున్నారు. కొంతసేపటిలో అయన దుమ దుమలాడుతూ లేచి వెళ్ళారు సంజీవరెడ్డిగారు తన మిత్రులతో "మా అన్నగారు చిత్రాలు అభ్యర్థి" అని చెప్పి, నా గెలుపుకు హెచ్చు ప్రాముఖ్యతను ఇచ్చారు. ఎం. ఎల్. సి. అయిన అందరికీ నన్ను తక్కువ క్రమపద్ధతిలో పరిచయ స్థానం నాకి. దానికి మూలం సంజీవరెడ్డిగారు నాపట్ల చూపిన ప్రేమ, కార్యదక్షతలతో అయిన చూపిన చొప్పు.

జూన్ అయిదవ తేదీన కాసా వెంకట్రావుగారు సందర్శించి వెంకటనుర్యారావుగారిని పిలిచి ఒక తరుణములో తాను వచ్చి నామినేషన్ పత్రమును పూర్తిచేయుంది అభ్యర్థిగా నిలిచి ఎన్నికలకు వెళ్ళాలని సూచించాడు. వెంకటరావుగారిని అంధ్ర ప్రదేశ్ పీసీ చైర్మన్‌ను అని ఒకప్పుడు ముఖ్యమంత్రి సంజీవరెడ్డిగారు కాసనసభ ప్రకటించారు కూడా. కాసా వెంకట్రావు, పి. నిమిదేశ్వరరావు, కమ్మరి అప్పారావు, పుష్యూరు కుమార రాజా, ఎమ్. ఆర్. అప్పారావు గారలు నా నామినేషన్ పత్రంపై సంతకాలు చేశారు. నాకు కేటాయించిన ఎమ్. ఎల్. ఎ. లు (1) శ్రీ కాశేశ్వరరావు సంతకాలు (2) శ్రీ మాదు పిళ్ళచిట్టి (3) శ్రీ ఎమ్ ఆర్. అప్పారావు (4) శ్రీ పి. నిమిదేశ్వరరావు (5) శ్రీ కమ్మరి అప్పారావు (6) శ్రీ కాసా వెంకట్రావు (7) శ్రీ కల్లూరి సుబ్బారావు, (8) శ్రీ మంతెన వెంకట్రాజు, (9) శ్రీ ఉట్లపు సూర్యారావు రంగయ్య, (10) శ్రీ ముళ్ళపూడి హరిశ్చంద్రప్రసాద్ వీరందరు నాకు ప్రేమతో ఓట్లు వేశారు. ఎవరో నాకు తెలియకుండా నేనేవ చురొక ఓటు కూడా నాకు హెచ్చువచ్చింది వీరందరికి ఒక క్రమంలో తీసుకు వెళ్ళి ఓటు వేయించడానికి "ఏకే"గా వెంకట్రావుగారిని నియమించాడు వెంకట్రావుగారు చురుకుగా పిట్టగారితో సహా ఉపయోగ నా వంకకు వచ్చి, నన్ను లేపి తీసుకువెళ్ళారు. గెలుపుకొరకు తమ ఆదుర్దాను, ప్రేమను నెల్లడించారు వీరందరికి నేను కృతజ్ఞతను కాసా వెంకట్రావు కల్లూరి సుబ్బారావు, డాక్టరు రంగయ్యగార్లు ముఖ్యమంత్రిని కలసి తమచోట్ల నాకు కేటాయించాలని కోరి వున్నారు.

శ్రీ సుబ్బారావుగారు ముందుగా వచ్చుటకు వీలుకాని అత్యవసర కార్యక్రమంలో నిమగ్నులైన కారణాన హిందూపూరి నుండి కింగుబారు కారులో వెళ్ళి అక్కడినుండి గంటలకు వచ్చి ఓటులేసి, మరునాడు తిరిగి వెళ్ళారు వారు చాలామందితో "దిక్కాలం నుంచి నా సహచరుడు, నాకోయాలలో ఉల్లసిల్లి, అనుమతిల్లి నంటివారి వల్లనేకాక పట్టభిగారి ఆగ్రహానికి కూడా గురియై త్రొక్కివేయుంటిని నా కోటి కాంగ్రెసువాదిని. అనేక కష్టాలు పడిన మా ప్రియమైన అన్నను గెలిపించుకొని నా వాటు స్వాతంత్ర్యమును కాపాడుకొన్నాను. ఇక నేను ఎమ్. ఎల్. ఏ. గా వుండనక్కరలేదు" అన్నాడు "ప్రియమైన గెలిచారా" అని అడుగగానే ఓటు వేసి తెలుసుకొని మిక్కిలి ఆనందించారు కాశేశ్వరరావు ఎంతులుగారు. ప్రతి విషయం నాతోనే చెబుతూ ఈ నాల్గు శేష్యవిధంగానే ఎక్కువ క్రమపరిచిన శ్రీవెంకట్రాజు చిట్టి. పుష్యూరు కుమార రాజా, అప్పారావు, నిమిదేశ్వరరావు కమ్మరి అప్పారావు, మండలి కృష్ణారావు ఎత్తుగులకు నేను కృతజ్ఞతను కాంగ్రెసువారందరు, ఆదర్శ రంగారావు గ్రూపులో సహా పోటీపడ్డారు, కమ్యూనిస్టులు కూడా నా ఆయినకి అని సందించి, ఇప్పటికైనా ఎం. ఎల్. సి. అయినందుకు అభినందించారు.

రాజకీయరంగంలో నేను పడిన కష్టాలు, పర్వత దారులను గురించి చెప్పుచుంటాను. అంతమంగా నేను అన్నగారి ప్రేమను దూరగొన్నాను అని అనుకుంటాను.

### చెరుకువాడ వారి ఆశీస్సులు

నా రాజకీయ గురువు శ్రీ చెరుకువాడ వారు ఈ విధంగా వ్రాశారు: "ఈ ఉద్యమనే నీవు ఎం. ఎల్. సి. గా ఎన్నికయినట్టుగా విని చాలా సంతోషించాను. ఇట్టి స్థానానికి పర్వతదారా సంపూర్ణత్వం నీవంటి వారికి ఇంత అల్పంగానైనా ఈ అవకాశం లభించడం ఒక విధంగా అదృష్ట మేనని సంతసించాలి రాష్ట్ర కాంగ్రెసుధ్యక్షరాలైన నేనూ కూడా ఎన్నికలలో నీకు సహకరించాలి. ఇప్పటికైనా అభ్యర్థులు నీకు ఇబ్బందులు కలిగించి నన్ను గురిచేయకుండా, నీవు ప్రసరించేసేందుకు వారి సహకరించేందుకు నీవు ఎంతో కాలం అతడంత పిల్లా పంతో కాంగ్రెసు గౌర్వగుడి అర్థకుడివైన కారణాన స్థానాధ్యక్షుల అనుగ్రహంతూనా విమిత కొంత విరక్తిస్తుందికాదు ఎదైతేనేమి. నీ అర్హతకు గల స్థానం లభించేందుకు సంతోషిస్తూ నిన్ను అభినందిస్తున్నాను" ఇలాగే పూజ్యులు ఉన్నవ లక్ష్మీనారాయణగారు, మిత్రులు శ్రీ పాల్ల వెంకటేశ్వరరావు, మొదలికంటి తిరుమలరావు బి. ఎస్. మూర్తి, దామెర్ల వెంకట్రావు కొసరాజు సూర్యనారాయణ, అయ్యంకి వెంకట రమణయ్య తుమ్మలపల్లి రామమూర్తి వారిదారి, ఉన్నవ గోపాలకృష్ణయ్య, అన్న అంజయ్య ప్రభృతులు అభినందించారు సంతోషించారు.

1940 లో ఎం ఎల్.సి.గా నేను ఓడి నప్పుడు పోరుడు సంజీవరెడ్డిగారు వ్రాసిన ఉత్తరం మరొకదోట ఉదాహరించాను. వారు వ్రాసినట్టు 1వ వారే ముఖ్యమంత్రిగా ఆంధ్రప్రదేశ్ కాసనసభా సభ్యుల నాయకులుగా నన్ను కౌన్సిల్ సభ్యునిగా నేనే సార్థకం చేశారు. వారి ఆ వారికి ప్రోత్సాహం యిచ్చిన నా మిత్రులైన శ్రీ కాసా వెంకట్రావు, గోపాలరెడ్డి, అల్లూరి సత్యనారాయణరాజు, బ్రహ్మానంద రెడ్డి, పీడికల రంగారెడ్డి, వల్లంరాజు, మంతెన వెంకట్రాజు, మద్దిపట్ల రిటి ప్రభృతులకు కృతజ్ఞతలు తెలుపుట నా పరిధిగా భావిస్తున్నాను.

నా సభ్యత్వం గురించి పత్రికలలో వచ్చిన వెంటనే నాకు మిత్రులు గోపాలరెడ్డిగారు ఈ విధంగా వ్రాశారు: "కాసనసభ్యత్వంకోసం మీరింత దీర్ఘకాలం విరోధించడం ఏమిటి?" 1937 లో మీకు పరిత్యాత్మక పోరాటం నడిపారు అదంతా ఇప్పుడేగా వాకిన. ఇప్పుడు మీరు కాసనసభకు వెళ్ళారని సంతోషిస్తున్నాను. పేర్లన్నీ చూస్తూ వుంటే మీరు కాసనసభకు విద్యుల్లంతరిలోకి వెళ్ళారనిపించింది. మీ కాలధారంతా యువకులు. కాసనసభకు విద్యవహారాలలో ఎక్కువ అనుభవమున్నది. వీరందరికి దారిదూపుండి" 1938 మే నెలలో అభినవ తిక్కన్న తుమ్మల సీతారామమూర్తి చౌదరిగారి కుమార్తె విజయలక్ష్మితో నేను పాణిగ్రహణం చేశాను. ఆమెకు గృహపనికి కల్పించడం ఒక సమస్యగా తూపొందింది. కారణమేమంటే ఏర్పాటైన ప్రజల పద్ధతిలో ఇక్కడ కూడా ట్రస్టును ఏర్పాటు చేసిన తిరుపతికి ఎల్లప్పుడూ వారికి పనికి పొడక్కాలు కల్పించడానికి పట్టణాన్ని అభివృద్ధి చేయడానికి నిలుకలుగుతుంది.

తిరుపతి పట్టణం అభివృద్ధికై ఒక ఇంప్రూవ్‌మెంటు ట్రస్టు ఏర్పాటు చేయడానికి కృషిచేయాలని పట్టణ ముఖులు పారిలేని, తిరుమల తిరుపతి దేవస్థానాలను, ప్రభుత్వాన్ని కోరుతున్నాను. తిరుపతిలో పరిశ్రమలు వెంకట్రాయలవి పారిశ్రామికులను కోరాలని ప్రభుత్వాన్ని అర్థిస్తున్నాను.

వి. ఈశ్వరరెడ్డి,
కాసనసభ్యుడు,
తిరుపతి.

# "పీటర్ ఆల్వారిస్‌ను బలపరచబోము"

గోవా కొత్త కాంగ్రెసు అధ్యక్షుని స్పష్టీకరణ

పనాజీ, జనవరి 3— పార్లమెంటరీ స్థానానికి ఉపఎన్నికలో అభ్యర్థిని నిలబెట్టాలని గోవా కొత్త కాంగ్రెసు సంతకాలు సేకరించినందువల్ల ఎనిమిదిమంది పోటీచేస్తున్న పి. ఎస్. పి. నాయకుడు శ్రీ పీటర్ ఆల్వారిస్‌ను బలపరిచే సమస్యలేదని పి. ఎస్. పి. అధ్యక్షుడు శ్రీ సుధీర్ కుత్తకాకోటర్ పేర్కొన్నారు.

గోవాలో తనను బలపరచగలదని కొత్త కాంగ్రెసు హామీ ఇచ్చినట్టు పీటర్ ఆల్వారిస్ చేసిన ప్రకటనపై ఆయన పై విధంగా వ్యాఖ్యానించాడు.

పనాజీ పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి పోటీచేయాలని సంతకాలు సేకరించిన శ్రీ ఆల్వారిస్ ప్రకటించాడు.

# కయిరోకు రష్యానుంచి పూర్తి ఆయుధ సహాయం

## మాస్కో చర్చలలో అన్వర్ సాదత్‌కు క్రెమ్లిన్ నాయకులు హామీనిచ్చినట్లు ఆల్ అహ్రాం వెల్లడి

కయిరో, జనవరి 3—

ఇజ్రాయెల్‌ను ప్రతిఘటించడానికి అవసరమైన ఆయుధ సహాయాన్ని, రాజకీయ మద్దతును కొనసాగించగలమని అరబ్ రిపబ్లిక్‌కు సోవియెట్ యూనియన్ వాగ్దానం చేసింది.

ఇటీవల మాస్కోలో జరిగిన చర్చలు అరబ్ రిపబ్లిక్ ప్రెసిడెంట్ అన్వర్ సాదత్‌కు సోవియెట్ నాయకత్వం ఈమేరకు హామీని ఇచ్చినట్టు కయిరో పత్రిక "అల్ అహ్రాం" వెల్లడించింది.

అమెరికా, ఇజ్రాయెల్‌లో జరుగుతున్న పోరాటంలో అరబ్ రిపబ్లిక్ విషయం అత్యవసరమని సోవియెట్ యూనియన్ పరిగణిస్తున్నట్టు ఆ పత్రిక పేర్కొన్నది.

ఎర్రమ ఆసియాలో రిపబ్లిక్ పాత్ర అత్యంత ప్రధానమైనదని క్రెమ్లిన్ నాయకత్వం భావిస్తున్నది.

అరబ్ రిపబ్లిక్‌కు సోవియెట్ యూనియన్ ఎలెక్ట్రానిక్ రక్షణసరంజామాలను సరఫరా చేయనున్నట్టు ఆ పత్రిక వెల్లడించింది.

# కేరళ అసెంబ్లీ సమావేశాలలో మార్పు

శ్రీ అచుతమీనన్ వెలడి

త్రివేంద్రం, జనవరి 3 - లోకసభ మధ్యంతరం ఎన్నికలప్పట్లో కేరళ అసెంబ్లీ సమావేశాలలో కొన్ని మార్పులు జరగవచ్చునని ముఖ్యమంత్రి శ్రీ సి. అచ్యుతమీనన్ చెప్పారు.

వివిధ పార్టీల నాయకులతో సంప్రతించిన తరువాత తుది నిర్ణయం చేయగలమని ఆయన అన్నారు.

లోగడ ఎంపికయిన దాని ప్రకారం బడ్జెట్టు సమావేశం జనవరి 29 నుంచి మార్చి 31 వరకు జరగవలసి వున్నది.

# లోకసభలో కొత్త కాంగ్రెస్‌కు మెజారిటీ

శ్రీ రఘునాథరెడ్డి విశ్వాసం

మద్రాస్, జనవరి 3— లోకసభలో అధికార కాంగ్రెసుకు పూర్తి మెజారిటీ రాగలదని కేంద్ర కంపెనీ వ్యవహారాల మంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డి విశ్వాసం ప్రకటించాడు.

మధ్యంతర ఎన్నిక పరిణామాలు ఎలా వుండగలవో ఎవ్వరూ చెప్పలేనందువల్ల ఇక్కడ విలేకరులు కోరగా ఆయన ఇలా అన్నాడు:

"శ్రీ రాజగోపాలాచారిని తన పోటీదారు తత్వపేతగా చేసుకుని పనిచేస్తున్న శ్రీకామరాజ్ పోటీదారుడు ఎలా వుండేదో ప్రజలు ఇప్పటికీ గ్రహించే వుంటారు. తమిళనాడు ప్రజలు విమర్శనా దృష్టితో ఓటయోలను పరిశీలించగలరు. వారు కామరాజ్ ఇటీలయిన్నాలకు లొంగిపోరని నాకు విశ్వాసం వుంది."

## ఢిల్లీ అకాలీదళ్ అధ్యక్షుని అరెస్టు

న్యూఢిల్లీ, జనవరి 3 — గురుద్వారా రాజకీయాల సమస్యలో ధరణ జరిపిన అకాలీదళ్ ఢిల్లీ శాఖ అధ్యక్షుడు శ్రీ జగేందర్ సింగ్ అలియాస్ జగదీశ్ సింగ్‌ను, మరి 17 మంది అకాలీదళ్ కార్యకర్తలను నేడు ఢిల్లీ పోలీసులు అరెస్టుచేశారు.

## బిలాయ్‌లో ఇటుకల ఫ్యాక్టరీ స్థాపనకు నిర్ణయం

బిలాయ్, జనవరి 3 రిపాకరీస్ కర్మాగారాన్ని బిలాయ్‌లో స్థాపించాలని ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం మన్నించి ఆమోదించినట్లు హిందూస్థాన్ ఉక్కు కంపెనీ జనవరి మేనేజర్ శ్రీ జి. జగపతి నిన్న తెలియజేశాడు.

ఈ ఫ్యాక్టరీలో సాలుకు ఒక లక్ష టన్నుల ఇటుకలు తయారుకావలసి ఆయన చెప్పాడు.

ఈ ఫ్యాక్టరీకి దాదాపు ఒకటిన్నర కోట్ల రూపాయల విదేశ మారకద్రవ్యంతోపాటు మొత్తం 13.1 కోట్ల రూపాయల పెట్టుబడి అవసరం కాగలదని ఆయన ప్రకటించాడు.

# బీహార్ జైలులో విచిత్ర సంఘటన

పాట్నా, జనవరి 3— తనపై పెట్టిన కేసు విచారణలో వుండగా బార్ జైలులో మరణించిన ఒక ఖైదీ లౌకిక దేహాన్ని స్వాధీనం చేసికొనడాన్ని తోడి ఖైదీలు నిరోధించినప్పుడు నిన్న పోలీసులు దాన్నదాయా ప్రయోగం చేశారు.

ఇక్కడికి 60 కిలోమీటర్ల దూరంలో బార్ జైలు వుంది.

ఒక వారం రోజులు అస్వస్థతగా వున్న తర్వాత గురువారం రాత్రి ఈ ఖైదీ మరణించినట్టు, జైలు అధికారులు నిర్లక్ష్యం చేసినందున అందు మరణించాడన్న కారణంపై శవాన్ని అప్పగించడానికి తోడి ఖైదీలు నిరాకరించినట్టు ఇక్కడి అధికార వర్గాలు తెలియజేశాయి.

బీహార్ రెవిన్యూ వ్యవహారాలశాఖ మంత్రులు శ్రీ కె. ఎన్. సింహ్, జైరామ్ గిరి శుక్రవారంనాడు జైలును సందర్శించి, మృతదేహాన్ని అప్పగించాలని తోడి ఖైదీలకు సర్దిచెప్పడానికి ప్రయత్నించారు కాని, వారి ప్రయత్నాలు విఫలమైనాయి.

ముఖ్యమంత్రి శ్రీ కర్పూరీఠాకూర్ పోలుపోలియోలని మంత్రి శ్రీ రామానంద్ తివారీకి ఒకసారి ఇన్న మృతదేహాన్ని స్వాధీనం చేసికొన్న తర్వాత జైలులోనే పంచనామా జరిపించాలని ఆదేశించారు.

జైలులోని ఖైదీలతో మాట్లాడారు.

శ్రీ తివారీ నేడు సి. టి. వి. విలేకరితో మాట్లాడుతూ ఖైదీలలో కూడా సంతాపం ఏర్పడ యిందని పేర్కొన్నారు. శిక్ష పూర్తయిన ఖైదీ సురాత్ శాంతి జైలు అధికారుల పూర్తి బర్లన్ పైన బరి దూసి నందు వల్ల మరణించాడన్న వినయాన్ని తాను వ్యక్తపరిచి గుర్తించినట్లు చెప్పాడు.

జైలులను పవిత్రంగా చేసినట్టు ఆరోగ్య శాఖకు చెందిన జైలు సూపరింటెండెంటు మరణించడం సమర్థించాడు చేయాలని బీహార్ జైళ్ళ ఇన్స్పెక్టర్ జనరల్ సిహారాను చదివినట్టు శ్రీ తివారీ వెల్లడించాడు.

# జనవాక్యం

## ఇంటర్మీడియట్ మోడల్ పేపర్లు

చాలాకాలానికి ప్రభుత్వం ఇంటర్మీడియట్ విద్యార్థులకు మోడల్ పేపర్లను జారీచేసినది సంతోషించదగిన విషయం. ఈ మోడల్ పేపర్లు విద్యార్థుల తలకుమించిన భారంగా వున్నాయి

ఇంగ్లీ

# తమిళనాడు అసెంబ్లీని రద్దుచేసే సమస్య

## అధ్యక్ష, కార్యదర్శులకు అధికారమిస్తూ డి. ఎమ్. కె. జనరల్ కౌన్సిల్ నిర్ణయం

మద్రాస్, జనవరి 3 —

రాష్ట్ర అసెంబ్లీని రద్దుచేసి, లోకసభతోపాటు మధ్యంతరం ఎన్నికలు జరిపించే సమస్యపై తుది నిర్ణయం చేసే అధికారాన్ని ద్రవిడ మున్నేత్ర కజగం జనరల్ కౌన్సిల్, పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు అప్పగించింది.

అధ్యక్ష, కార్యదర్శులు తుది నిర్ణయాన్ని ఇంకా రెండు రోజులలో చేయగలరని పార్టీ అధ్యక్షులు శ్రీ కరుణానిధి పత్రికలవారితో చెప్పారు.

అసెంబ్లీని రద్దుచేయాలని నిర్ణయించిన సమయంలో దానికి ఆమోదించడం కోసం మంత్రివర్గ సమావేశం వెంటనే ఏర్పాటు చేయగలమని ఆయన చెప్పారు.

జనరల్ కౌన్సిల్ సమావేశంలో అధిక సంఖ్యాకులు అసెంబ్లీ రద్దును బలపరచారని తెలుస్తున్నది. స్థానిక సంస్థలకు అసెంబ్లీకి, పార్లమెంటుకి వరుసగా ఎన్నికలు జరపడంవల్ల ప్రజలకు అసౌకర్యం కలుగుతున్నదని సభ్యులు అభిప్రాయాలు వెలిబుచ్చారు.

మధ్యంతర ఎన్నికలకు అధిక సంఖ్యాకులు సుముఖత వ్యక్తపరచారుఅయితే ఒకటి రెండు అభిప్రాయాలు మాత్రం వచ్చాయని శ్రీకరుణానిధి అన్నారు.

పరిస్థితి ముందు సమీక్షించాలని, అంతవరకు నిర్ణయానికి ఇంకా అవకాశం ఉందని ఉన్నదని శ్రీ వెంకటాచెలియన్ అన్నారు.

గంటన్నరపాటు జరిగిన కౌన్సిల్ సమావేశానికి ముందు కార్యవర్గ సమావేశం జరిగింది.

మున్సిపల్ ఎన్నికలలో డి. యం. కె. కూటమికి గెలిపించినందుకు ప్రజలకు కృతజ్ఞత తెలిపే తీర్మానాన్ని కార్యవర్గం ఆమోదించింది.

## కొత్త కాంగ్రెస్‌కు 25 సీట్లు వస్తాయని స్వామినాథన్ ఆశాభావం

తమిళనాడు అధికారకాంగ్రెస్, లోకసభ ఎన్నికలలో 25 స్థానాలలో విజయం పొందగలదని పి. పి. సి. అధ్యక్షుడు శ్రీ స్వామినాథన్ ఆదివారం వ్యక్తపరచారు.

పార్టీ విజయావకాశాలను గురించి, వివిధ లోకసభ నియోజకవర్గాలలో పార్టీ బలాబలాలను గురించి వర్కింగ్ కమిటీ అంతకు ముందు చేసిన తరువాత పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఆయన ఈ విషయం చెప్పారు.

సమర్థులైన అభ్యర్థుల దొరకడాన్నిబట్టి, ఏయే పార్టీల ప్రాంత అధికార కాంగ్రెసుకు స్థానాలు కేటాయించాన్నట్టి పార్టీ పోటీ చేసే స్థానాల సంఖ్య నిర్ణయం కాలేదని ఆయన అన్నారు.

### అసెంబ్లీ రద్దుపట్ల మార్క్సిస్ట్ పార్టీ వైముఖ్యం

మదురై, జనవరి 3 — ఈ సమయంలో రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు జరపడం వల్ల మార్క్సిస్ట్ పార్టీ తమిళనాడు కాని వైముఖ్యం ప్రకటించింది.

పి ఎం కె. ప్రధాన్యానికి అసెంబ్లీలో సంపూర్ణ మెజారిటీ వుండగా అసెంబ్లీ రద్దును ప్రయత్నించడం రాజ్యాంగ విధ్వంసమైన తర్కం అని పార్టీ రాష్ట్ర కమిటీ కార్యదర్శి శ్రీ ఆర్. వెంకటరామన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## గుజరాత్‌లో ఎన్నికలు జరపకపోవడానికి కారణాలు

("ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

న్యూఢిల్లీ, జనవరి 3 — అధికార కాంగ్రెసు అధికారంలోవున్న రాష్ట్రాలకు మధ్యంతరం ఎన్నికలు జరగవని ప్రధాని ఇందిర ప్రకటించినట్లుగానే సరిగా ప్రతిపక్ష కాంగ్రెసు అధికారంలో వున్న రాష్ట్రాలలో కూడా మధ్యంతరం ఎన్నికలు జరిగే అవకాశాలు లేవు.

ప్రధాన మంత్రి పార్టీని ఓడించడానికి గుజరాత్, మైసూరులలో మధ్యంతరం ఎన్నికలను జరిపాలని కోరుతూ లాబీలతరిలింది. అయితే పార్లమెంటరీ బోర్డుతో రెండు రోజులపాటు తర్చుచు జరిపిన తరువాత ఎన్నికలు జరపకపోవడమే మంచిదని నిర్ణయించుకుంటుంది.

లోకసభకు పాటు అసెంబ్లీకి ఎన్నికలు జరగడమంటే డబ్బు పెనుసమస్య. అంతకన్న మించి అభ్యర్థుల నిర్ణయం మరొక పెద్ద సమస్య.

ఎన్నికలలో పాత కాంగ్రెసు పార్లమెంటరీ సీట్లను ఎక్కువ సంపాదించుకొనకపోతే అసెంబ్లీలో కూడా సీట్లు పోగొటుకొని అవకాశం వుంది.

## గులార్ హౌస్ వర్తకులపై క్రిమినల్ కేసు కొట్టివేత

హైదరాబాద్, జనవరి 2 — పోలీసులు తమ అధికార విధులు నిర్వహించకుండా వారికి ఆటంకం కల్పించినట్లు ఆరోపిస్తూ గుల్జార్ హౌస్ ప్రాంతానికి చెందిన ఐదుగురు వర్తకులమీద, మరొక ఐదుగురిమీ పెటిన క్రిమినల్ కేసులను నగర ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ శ్రీ రామకృష్ణారెడ్డి నిన్న ఉపసంహరించి తీర్పులను విడుదల చేశారు.

# రాకెట్ రైలు

## జపనీస్ ప్రొఫెసర్ కృషి

టోక్యో, జనవరి 3 — జపనీస్ ప్రొఫెసర్ ఒకరు వ్యాక్యూమ్ ట్యూబ్ గుండా గంటకు 2,500 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే రాకెట్ రైలును రూపొందిస్తున్నట్లు తెలియవచ్చింది.

ఈ అధ్యాపకుని పేరు డాక్టర్ హిదెహారుతో ఒకాబా. అతడు కృషి పలవంతమైతే, విమాన వేగంతో ప్రయాణం చేసే రైలును తయారు చేయవచ్చునని ఆయన నూచించాడు.

1966 నుంచి తాను పరిశోధనలు నిర్వహిస్తున్నానని, దానిలో కొన్ని ప్రోత్సాహకరంగా వున్నాయి. మరికొన్ని ప్రయోగాలు నిరుత్సాహజనకంగా వున్నాయి, ఇటీవల కొన్ని ఇంజనులతో—తప్పు కాబేలు, పొద్దిక, చేసిన ప్రయోగం వివరమైందని, బ్రేకింగ్ యంత్రం పత్రమంగా పనిచేయకపోతడంవల్ల, అవి మూడు పల్టీలుకొట్టాయనవని, తన కొత్త పరిశోధన జయప్రదం కాగలదని ఆశిస్తున్నానని జపనీస్ ప్రొఫెసర్ చెప్పారు.

ఈ అవుహూయమైన రాకెట్ రైలు యంత్ర విధానం దాని మలతపైనదని పొగతకుండా ప్రేలే వ్యవహారం గల (నైట్రోగ్లిసరిన్ డబుల్ బేస్) పదార్థము ద్వారా ఉత్పత్తి కాగల విద్యుత్తుతో వ్యాక్యూమ్ ట్యూబ్ గుండా ఈ కొత్త రైలు ప్రయాణించగలదని ఆయన వివరించారు.

## పశ్చిమబెంగాల్ మార్క్సిస్టుల బెదరింపు

### అసెంబ్లీకి ఎన్నికలు జరపకపోతే హర్తాళ్ జరపగలరట

కలకత్తా, జనవరి 3 — లోకసభ ఎన్నికలతోపాటు రాష్ట్ర అసెంబ్లీకి కూడా మధ్యంతరం ఎన్నికలు జరుపవలసిందిగా కేంద్ర ప్రభుత్వంపై వత్తిడితేకుని రావడానికి వామపక్ష పక్షాలు, హర్తాళ్ జరపడానికి మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ నిర్ణయించింది.

రాష్ట్రంలో మధ్యంతరం ఎన్నికలను గురించి జనవరి ఎనిమిదో తేదీ లోపుగా ప్రకటన వెలువడకపోతే కలకత్తాలోను, జిల్లాలలోను పెద్దఎత్తున నిరసనప్రదర్శనలు జరపగలమని పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీ ప్రమోద్ దాస్ గుప్తా అన్నారు.

## బెంగాల్‌లో ఉగ్రవాదులకు ప్రతిఘటన

### పార్టీల సమీకరణకు పి. ఎస్. పి. ప్రయత్నం

పశ్చిమబెంగాల్, జనవరి 2 — పశ్చిమ బెంగాల్‌లో ఉగ్రవాదులను ప్రతిఘటించేందుకు అన్ని పార్టీలను సంఘటిత పరచే కృషిలో చొరవ తీసుకొనడానికి ప్రజాసోషలిస్టు పార్టీ నేడు నిశ్చయించింది.

"అణువంటి విస్తృత ప్రాతినిధ్యతలాంటి సమైక్యత మధ్యంతరం ఎన్నికల దృష్ట్యానే కాకుండా దేశసమైక్యత, సమగ్రత దృష్ట్యా కూడా అవసరం" అని పార్టీ జాతీయ మహాసభ నేడు పేర్కొన్నది.

## రోడ్డు ప్రమాదంలో బాలుని దుర్మరణం

### సికిందరాబాద్ మారేడ్‌పల్లిలో దుస్సంఘటన

హైదరాబాద్, జనవరి 2—నిన్న తెల్లవారుజామున సైకిలుమీద వెళుతున్న 17 సంవత్సరాల కాలేజి విద్యార్థిని సికిందరాబాద్‌లోని మారేడ్‌పల్లిలో ఒక లారీ దూసుకొనిపోయిన పరిణామంగా అతను మృతిచెందాడు.

సికిందరాబాద్ ట్రావెల్ పోలీసులు లారీని గమనిస్తుండగా లారీ డ్రైవరు తప్పించుకొని పారిపోయినట్లు తెలుస్తున్నది. ఈ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విద్యార్థి పేరు కృతజ్ఞవన్. అతను దక్షిణ మధ్య రైల్వే పార్థ సంబంధాల శాఖ సహాయ అధికారి శ్రీ, సత్యనారాయణ కుమారుడు.

## బూర్గుంపాడు తాలూకా కోయ గ్రామ వాసులకు 5 వేల నగదు బహుమతి

### రాష్ట్ర హోం మంత్రి ప్రకటన

హైదరాబాద్ జనవరి 2—క్రిందటి నెల 28 వ తేదీన ఖమ్మం జిల్లా బూర్గుంపాడు తాలూకాలోని కొమ్మగూడెం గ్రామస్థులు (కోయవాడు) గ్రామానికి వచ్చిన నక్సలైట్ దళాన్ని ప్రతిఘటించి దళం నాయకుని హతమార్చినందుకు ఆ గ్రామస్థులకు ఐదు వేల రూపాయల నగదు బహుమతి. వారికి ఇండ్ల భూమి ఇవ్వడానికి, పట్టాలు నిర్వహించినట్టు రాష్ట్ర హోం మంత్రి శ్రీ జలగం వెంగళరావు నిన్న ప్రకటించారు.

నక్సలైట్ల దాడిను తొంగించడానికి అధికారులు చేసే కృషికి ఏ విధంగా దోహదంచేసే ప్రజలకు అక్ష రూపాయల చొప్పున నగదు బహుమతులను మంజూరు చేసినట్టు ఆయన పేర్కొన్నారు.

## దులీప్ ట్రోఫీ సెమీ ఫైనల్స్

### ఉత్తర మండలం 5 వికెట్లకు 172 పరుగులు

కలకత్తా, జనవరి 2— ఉత్తర మండలానికి తూర్పు మండలానికి ఇక్కడ జరుగుతున్న దులీప్ ట్రోఫీ సెమీ ఫైనల్స్ క్రికెట్ పోటీలో ఉత్తర మండలం ఇట్టు అయిదు వికెట్ల నష్టానికి 172 పరుగులు చేసింది.

తొలుత తూర్పు మండలం ఇట్టు 313 పరుగులు చేసింది.

# ప్రజా సోషలిస్టు పార్టీ, కొత్త కాంగ్రెసు పొత్తు

## సీట్ల సర్దుబాట్ల సమస్య పి. ఎస్. పి. పార్లమెంటరీ బోర్డుకు అప్పగింత

### వంద లోకసభ స్థానాలకు పోటీ చేయాలని సంకల్పం

సంగ్రాదీ, జనవరి 2—

అధికార కాంగ్రెసుతో ఎన్నికల సర్దుబాట్లకు తుది రూపమిచ్చే అధికారాన్ని ప్రజాసోషలిస్టు పార్టీ జాతీయకార్యక్రమం నేడు పార్టీ పార్లమెంటరీ విభాగానికి ఇచ్చింది.

పి. ఎస్. పి. చైర్మన్ శ్రీ ఎస్. ఎం. గోరే, పార్టీ ఇతర నాయకులు బల్గన శేదిన ఢిల్లీలో ప్రధాని మతి ఇందిరా గాంధి, కొత్త కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ జగజీవన్ రామ్‌తోను చర్చలు జరుపుతారు.

## మైసూరులో పి. ఎస్. పి. నుంచి రాజీనామా చేసిన ఎం. పి. ల సమస్య

నిన్న కొత్త కాంగ్రెసులో చేరిన ముగ్గురు మైసూరు పార్లమెంటు సభ్యుల స్థానాలలో పోటీ చేయాలని పి. ఎస్. పి. నేడు నిర్ణయించింది.

అధికార కాంగ్రెసు ఈ సీట్లను తమకు కేటాయించక పోయినా తాము పోటీచేయగలమని పి. ఎస్. పి. కార్యదర్శి శ్రీ క్రిమ్ లానిన్ ప్రకటించారు.

యు. పి. ప్రజా సోషలిస్టు పార్టీ పార్లమెంటరీ బోర్డు వచ్చే కొమ్మినిన శేదిన సమావేశమయి లోకసభ ఎన్నికలను గురించి చర్చిస్తారు.

పి. ఎస్. పి. వంద లోకసభ స్థానాలకు పోటీచేయాలని నిర్ణయించింది.

మైసూరులో కొత్త కాంగ్రెసులో చేరిన ముగ్గురు పి. ఎస్. పి. మాజీ ఎం. పి.ల స్థానాలను తమకు కేటాయించక పోతే మైసూరులో కొత్త కాంగ్రెసు ఎన్నికల పొత్తు వుండదని శ్రీ భానిన్ అన్నారు.

మైసూరు పి. ఎస్. పి. కార్యకర్తలు కొత్త కాంగ్రెసులో చేరడం పి. ఎస్. పి. నాయకులకు నిస్సహాయం కలిగించింది.

## మధ్యప్రదేశ్‌లో 30 స్థానాలు

### కొత్త కాంగ్రెసు గెలుచుకొనగలదట

న్యూఢిల్లీ, జనవరి 2— లోకసభ అభ్యర్థుల నిర్ణయంలో మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ శ్యామాచరణ్ శుక్లాకు, శ్రీ డి. పి. మిశ్రాకు ఏకాభిప్రాయం వచ్చినట్లు కొన్ని వర్తకలలో వచ్చిన వార్తలను ఆధారాలు అండించారు.

పార్టీ కి మరిన్ని ఎక్కువ సీట్లు రావాలనే దృష్ట్యా మా త్రమే తాము కృషి చేస్తున్నట్టు కాంగ్రెసు వర్కింగ్ కమిటి సభ్యుడు శ్రీ డి. పి. మిశ్రా, మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ శ్యామ్ చరణ్ శుక్లాలు ప్రకటించారు.

మధ్యప్రదేశ్‌లో 37 స్థానాలలోను 30 స్థానాలను కొత్త కాంగ్రెసు గెలుచుకొనగలదని వారు పేర్కొన్నారు.

## లోకసభకు పోటీకై గీత కార్మికులకు సీట్లు

### కేటాయించాలని మంత్రి శ్రీ భగవంతరావుకు విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 2—రాష్ట్ర మంత్రి శ్రీ అనగాని భగవంతరావుకు గీత కార్మికుల తరపున ఒక ప్రతినిధివర్గం నిన్న ఇక్కడ కలుసుకొని గీత కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సమస్యలను వివరిస్తూ ఒక మెమొరాండం సమర్పించారు.

లోకసభకు జరగనున్న మధ్యంతర ఎన్నికలలో ఆంధ్రలో తెలంగాణా ప్రాంతాలలో గీత కార్మికులు పోటీ చేయడానికి వారికి అయిదు స్థానాలు ప్రత్యేకించేటట్టు చూడవలసిందిగా వారు మంత్రిని కోరారు.

రాష్ట్ర చేనేత పరిశ్రమల మంత్రి శ్రీ భగవంతరావును కలుసుకున్న గీత కార్మికుల ప్రతినిధివర్గానికి శ్రీయుతులు ప్రకాశం లింగం, జి. నరసింహారావు నాయకత్వం వహించారు.

## జమ్మూ-కాశ్మీర్ బ్యాంకిలో లక్ష రూపాయల అపహరణ

### నల్లరు సాయుధుల దురంతం

శ్రీనగర్, జనవరి 2—జమ్ము-కాశ్మీర్ బ్యాంకు హజరత్‌బల్ బ్రాంచిలో నేడు మధ్యాహ్నం వేళ పోటిమదుస్తులలో వచ్చిన ఆయుధాలతో మెరవు వలె వచ్చి లక్ష రూపాయలను చేజిక్కించుకొని మెరవులవలె పారిపోయినట్లు తెలుస్తున్నది.

ఆ సమయం బ్యాంకులోకి ప్రవేశించి మేనేజరును టాప్సీలోకి బాగ్కొనిపోయినట్టు. ఇతర వీధులవెంబడి సొమ్ము మూటగట్టి చేసుకొని పారిపోయినట్టు. మార్గమధ్యంలో ఆ దుండగులు మేనేజరును వదిలి వేసినట్టు తెలుస్తున్నది.

## హైదరాబాద్‌లో ఫిలింపరిశ్రమ ప్రగతి

### దర్శక నిర్మాత శ్రీ పుల్లయ్య వివరణ

హైదరాబాద్, జనవరి 3— హైదరాబాద్‌లో చిత్ర నిర్మాణం విందొక్కటున్న దని, రాజధానిలో వున్న రెండు స్టూడియోలలో ప్రస్తుతం 11 చిత్రాలు నిర్మాణంలో వున్నాయని ప్రసిద్ధ చిత్ర నిర్మాత శ్రీ పి. పుల్లయ్య నిన్న పత్రికా విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ తెలియజేశారు.

తమకు ప్రత్యేకించి కాని, ఫిలిం నిర్మాతలపై కాని ఎలాంటి అసంతృప్తి లేదని, 1964 నుంచి రాజధానిలో ఏడాదికి తొమ్మిది చిత్రాల చొప్పున నిర్మించబడుతున్నాయని, ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం ఫిలిం నిర్మాతలకు అవసరమైన ప్రోత్సాహాన్ని సదుపాయాలను కలగజేస్తున్నదని ఆయన వెల్లడించారు;

ప్రతి సంవత్సరం నిర్మించబడే 60 తెలుగు చిత్రాలలో హైదరాబాద్‌నుంచి తయారయ్యే తెలుగు ఫిలిం లు ఉత్తమంగా వుంటున్నాయని ఆయన పేర్కొన్నారు.

ఈనడిస్తుంలో రాష్ట్ర ప్రభుత్వం కలుగ చేసిన సౌకర్యాలను ఫిలిం నిర్మాతలు, సద్వినియోగం చేసుకోలేదని అనడం వాస్తవ విరుద్ధమని, రాజధానిలోని బ్రహ్మ సంచిత్రపురిలో శ్రీ యస్. టి. రామారావు శ్రీ యన్. వి. ప్రసాద్ నిర్మిస్తున్న రెండు స్టూడియోలు పూర్తి అవుతున్నాయని, వీటిద్వారా కొన్ని లక్షల రూపాయలను వ్యయం చేశారని, త్వరలో వీ యీ రెండు స్టూడియోలలో చిత్ర నిర్మాణం ప్రారంభించబడుతుందని ఆయన తెలియజేశారు.

విద్యుచ్ఛక్తి, నీరు, స్థల సంపాదన యిత్యాది విషయాలలో వచ్చిన పాత్రక బాధకాలను అతిక్రమించి ప్రభుత్వం ఫిలిం నిర్మాతలు యీ స్టూడియోల నిర్మాణం త్వరలో పూర్తిచేయబడడానికి ఎంతగానో కృషి చేస్తున్నారని ఆయన చెప్పారు.

రాజధానిలో చిత్ర నిర్మాణంకోసం కృషి చేసినవారి స్టూడియో, అజంతా స్టూడియో అనే పేరుపెట్టుకొన్న సదరన్ మూవీటోన్ వారు ఫిలిం నిర్మాణం కొసం తీసారు కిగా కృషిచేశారు. 1971 లో హైదరాబాద్‌లో చిత్ర నిర్మాణానికి ఉజ్వల భవిష్యత్తు వుందని ఆయన చెప్పారు.

మాట్లు పెంపక రాది పండ్రంగా ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన యీ ఎత్తికా విలేకరుల గోష్ఠిలో ఫిలిం నిర్మాత శ్రీ అమ్మా రెడ్డి కృష్ణమూర్తి, నారాధి హనుమయ్యకి చెందిన శ్రీ జి. డి. ప్రసాదరావు, శ్రీ పి. చంద్రశేఖరరావు (నవయుగ) శ్రీ సెల్వరాజ్ (పూర్ణ) తాత్కుమెంబరి ఫిలిం నిర్మాత శ్రీ యం. వి. రమణారావు, శ్రీ రాము పాల్గొన్నారు.

## మధ్యప్రదేశ్‌లో 17 లోకసభ స్థానాలకు పోటీ

### ఎస్. ఎస్. పి నిర్ణయం

భోపాల్, జనవరి 2—మధ్యప్రదేశ్‌లో 17 లోకసభ స్థానాలకు పోటీ చేయాలని సంయుక్త సోషలిస్టు పార్టీ నిర్ణయించింది.

1967లో 11 స్థానాలకు ఎస్. ఎస్. పి. పోటీ చేసింది.

## కేరళలో మార్క్సిస్టు పార్టీ 12 సీట్లకు పోటీ

తిరువనంతపురం, జనవరి 2—మధ్యంతరం ఎన్నికలలో కేరళలో 19 సీట్లు వుండగా 12 సీట్లకు మార్క్సిస్టు పార్టీ పోటీచేస్తుంది.

కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ నిన్న ఇక్కడ సమావేశమై మధ్యంతరం ఎన్నికలపై తర్చ జరిపింది.

అయితే మిగిలిన సీట్ల విషయంలో మిగిలిన పార్టీలతో పొత్తు లేదా అవగాహన పెట్టుకొనాలని కూడా రాష్ట్ర కమిటీ నిర్ణయించింది.

## హరియానాలో అధికార కాంగ్రెస్

### ఎవరితోను పొత్తు పెట్టుకొనబోదని శ్రీ బన్సీలాల్ వివరణ

చండీఘర్, జనవరి 2— అధికార కాంగ్రెసు వ్యక్తులతోగాని రాజకీయపార్టీలతోగాని పొత్తు పెట్టుకోవడానికి, లోక సభకు వచ్చే ఎన్నికలలో పోటీ చేస్తుందని హరియానా ముఖ్యమంత్రి శ్రీ బన్సీలాల్ చెప్పారు.

తమ రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ అత్యంత విజయం సాధించగలదని ఆయన చెప్పారు.

అధికార కాంగ్రెసుకు, ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధికి కూడా ప్రజలలో విశేషమైన పలుకుబడి వుండడంవల్ల రాష్ట్రంలోని తొమ్మిది స్థానాలను తామే గెలిచితీరుతామని శ్రీ బన్సీలాల్ పేర్కొన్నారు.

# ఆరు రాష్ట్రాలలో 60 సీట్లకు జనసంఘం పోటీ

## పార్టీ పార్లమెంటరీ బోర్డు నిర్ణయం

న్యూఢిల్లీ, జనవరి 2—

మధ్య ప్రదేశ్, మహారాష్ట్ర, పశ్చిమబెంగాల్, త్రిపుర, అస్సాం, మణిపూర్‌లలోని 136 లోకసభ స్థానాలలో 60 స్థానాలకు పోటీచేయాలని జనసంఘం కేంద్ర పార్లమెంటరీ బోర్డు నేడు నిర్ణయించింది.

మిగిలిన స్థానాలను ప్రతిపక్ష ఐక్యసంఘటనలోని ఇతర పార్టీలకు జనసంఘం విడిచిపెట్టింది.

మధ్యప్రదేశ్‌లో 37 స్థానాలలోను జనసంఘం గెలుచుకొనే అవకాశం వుందని బోర్డు భావించింది. అందులోకి అన్ని స్థానాలకు పోటీ చేయాలని జనసంఘం భావించింది. అయితే సర్దుబాట్లకు అవకాశం వుందని పార్టీ కార్యదర్శి శ్రీ దత్తోపంత్ ప్రకటించారు.

త్రిపుర, మణిపూర్‌లలో స్వతంత్రంగా పార్టీ పోటీచేయాలని నిర్ణయించింది.

బోర్డు నేడు 11, 12 తేదీలలో సమావేశమయినప్పుడు తుదిరూపుకొంటుంది.

## వెనుకబడిన కులాల రిజర్వేషన్లు

### 50 శాతానికి పెంచాలని రాష్ట్ర సంఘం విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 3— రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంఘకార్యవర్గ సమావేశం ఇటీవల ఇక్కడ జానపద్యుడు శ్రీ గొల్లపల్లి (సంఘ అధ్యక్షులు) అధ్యక్షతన జరిగింది. సమావేశానికి హాజరైన ప్రముఖులలో శ్రీయుతులు చక్రపాణి, నారాయణరావు పీరారి (సంఘ కార్యదర్శులు) సిమ్మా జగన్నాథం (జానపద్యుడు) ప్రభృతులు కలరు.

సమావేశాన్ని ప్రారంభిస్తూ శ్రీ ఎ. వి. రామన్, ఆంధ్రప్రదేశ్ మహా పాదపాటి హనుమంతరావు, రాష్ట్ర మాజీ ఉపముఖ్యమంత్రి శ్రీ కొండా వెంకటరంగారెడ్డిగార్ల మృతిపట్ల సమావేశం సంతాపం ప్రకటిస్తూ పాపు టూరి తీర్మానం చేరింది.

వెనుకబడిన తరగతుల వారికోసం ప్రత్యేక రైల్వే రేట్లను వెంటనే ఏర్పాటు చేయాలని కోరుతూ రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంఘ కార్యవర్గం ఒక తీర్మానము చేసింది.

గంగాలాలెర్లు బూర్గం కాలింగి శిష్టకరణం పొందిర, కూనాకుల, ఒడ్డి పోమాకుల, కొండిలి, వగరాలు పెట్టి ఉలిక గిజాల ఉలిక వారల తులాం వారిని వెనుకబడిన కులాల వారి జాబితాలో చేర్చి వారికి కూడా వెనుకబడినకులాలవారికి కలిగించిన విద్యాఉద్యోగ కొటాలను కలుగ చేయాలని సమావేశం ప్రభుత్వాన్ని కోరుతూ మరి ఒక తీర్మానం చేసింది. వెనుకబడిన తరగతులవారికి కేటాయిస్తున్న వివిధ రిజర్వేషన్లను 25 శాతంనుంచి 50 శాతం వరకు పెంచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

సాంఘిక సంక్షేమ శాఖ నిర్వహించే హాస్టళ్ళను ఎక్కువగా కొనసాగించాలని, విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగు పరచడానికి కొన్ని ముఖ్యమైన సూచనలు చేసింది.

## లలితకళా అకాడమీ

న్యూఢిల్లీ, జనవరి 3— లలితకళా అకాడమి అధ్యక్షుడుగా శ్రీ కె. జి. ఖండాలాను రాష్ట్రపతి నియమించారు. తొలుత జనవరి నుంచి అయిదేళ్ళవరకు అధికారంలో వుంటారు.

ఇప్పటివరకు డాక్టర్ ముల్కరాజ్ ఆనంద్ ఈ పదవిని నిర్వహించారు.

చైనా—రష్యా సంబంధాలు

# పీకింగ్ వైఖరిపట్ల ప్రధాని కోసిగిన్ విమర్శ

## తమ ప్రతిపాదనలకు చైనా సమాధానం ప్రోత్సాహకరంగా లేదని ప్రకటన

మాస్కో, జనవరి 3—

రష్యా, చైనాల మధ్య సంబంధాలు మెరుగుపరచుకొనడానికి తాము చేసిన సూచనలకు పీకింగ్ నుంచి సమాధానం ప్రోత్సాహకరంగా రాలేదని సోవియెట్ ప్రధాని కోసిగిన్ చెప్పారు.

రెండు దేశాల మధ్య మామూలు సంబంధాలు నెలకొల్పుకొనడానికి కలదిన ఎదారి కొన్ని తర్చలు గైకొన్నామని, అదే పద్ధతిలో మరికొన్ని తర్చలు గైకొనగలమని ఆయన అన్నారు.

ఆసోసియేటెడ్ ప్రెస్ పత్రిక "అసాహి"కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పత్రిక ఆఫ్ యు. ఇండో-చైనా సమస్యలపై తమ వైఖరిని శ్రీ కోసిగిన్ వివరించాడు యూరోపియన్ శాంతి నెలకొనాలని తాము అభిలషిస్తున్నట్టు ఆయన చెప్పారు.

చైనాను గురించి ప్రస్తావిస్తూ ఆయన ఇలా అన్నారు.

"సోవియెట్ - చైనా సంబంధాలు బాగా దెబ్బతిన్న కాలంలో కూడా చైనాతో మంచి ఇరుగు పొరుగు సంబంధాలు నెలకొల్పుకొనాలని సిద్ధాంతం ప్రాతిపదికన్ తేమము కృషిచేశాము. పీకింగ్‌తో తర్చలకు మా సంసిద్ధతను తెలియజేశాము.

"రెండుదేశాల మధ్య మామూలు సంబంధాలు నెలకొల్పుకొనడానికి కొన్ని తర్చలు గైకొన్నాము.

"ఉరుమూలం రాయబారులను మార్చుకున్నాము. వాణిజ్య విషయాలను అంగీకరించాము. ప్రస్తుత్య ప్రతిపత్తి పరంగా స్థాయిలో పీకింగ్‌లో తర్చలు జరుపుతున్నాము;

"పీకింగ్, మాస్కోల మధ్య విభేదాలను పరిష్కరించుకొనడానికి మేము మన్నాలను ప్రవర్తించాము.

"రెండు దేశాలమధ్య మామూలు సంబంధాలు నెలకొనడం ప్రపంచశాంతికి, సామ్రాజ్యవాదుల దుర్మార్గమను ప్రతిపక్షించడానికి దోహదకారి కాగలదు."

### ఇండో - చైనా సమస్య

పొయిద శోక్యాన్ని త్రిప్పివేయడానికి ఇండో-చైనా ప్రజలకు తామా సంపూర్ణ సహాయం అందిస్తామని కోసిగిన్ హామీనిచ్చారు. దక్షిణ వియత్నాంనుంచి అమెరికా ఉపసంహరణ అనివార్యమని ఆయన ఉద్ఘాటించాడు.

నిన్నటి ఆసియాకు రాజకీయ పరిష్కారం కనుగొనడానికి జరుగుతున్న కృషిలో జాప్యానికి అమెరికాదే బాధ్యత అని సోవియెట్ ప్రధాని విమర్శించాడు.

## ఎన్నికల సర్దుబాట్లపై బి. కె. డి. నిర్ణయం

### సోమవారానికి వాయిదా పడినట్టు చరణ్‌సింగ్ వెల్లడి

న్యూఢిల్లీ, జనవరి 2 — లోకసభకు మధ్యంతరం ఎన్నికలలో సర్దుబాట్ల విషయమై భారతీయ క్రాంతిదళ్ తన నిర్ణయాన్ని సోమవారం వరకు వాయిదా వేసింది.

పార్టీ జాతీయ కార్యవర్గం నిన్న ఇక్కడ సమావేశమై తర్చలను ప్రారంభించి నేడు ముగించింది.

ఈ సమావేశంలో ఎన్నికల సర్దుబాట్ల సమస్యపై నిర్ణయానికి రాలేకపోయినందువల్ల సోమవారం వరకు వాయిదా వేసింది.

నిలేకలు ఎన్నిపొట్లు అడిగిన అన్నవి గురించి శ్రీ చరణ్ సింగ్ ఏమీ వివరాలను చెప్పలేదు.

ప్రతిపక్ష కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప చేసిన ప్రతిపాదనలను చెప్పడానికి నిరాకరించింది ఈ రాత్రి ఎన్నికలకు సంబంధించిన ప్రతిపాదనను పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రకాశ్ వీరభద్ర తెలియ జేయగలరని అన్నారు.

### నాయకుల చర్చలు

("ఆంధ్రజ్యోతి ప్రత్యేక ప్రతినిధి)

న్యూఢిల్లీ, జనవరి 2— లోకసభలో ఐక్యసంఘటనగా ఏర్పడడానికి, సమతిక మైన పద్ధతిలో సీట్లను ఎంచుకొనడానికి ప్రతిపక్ష కాంగ్రెసు, స్వతంత్ర, జనసంఘం నాయకుల మధ్య చర్చలు తృప్తికరంగా జరుగుతున్నాయి.

అయితే పాత కాంగ్రెసు అధికార పార్టీలతో భారతీయ క్రాంతిదళ్ కలవడానికి ఇష్టపడడం లేదు.

ఉత్తరప్రదేశ్‌కు ముఖ్యమంత్రి కావాలని శ్రీ చరణ్‌సింగ్ ఇంకా ఆశపడుతున్నారు.

అధికార కాంగ్రెసు మద్దతుతో మరోకపాలి ముఖ్యమంత్రి కావాలనే, కాంగ్రెసు వలస్థ అదువు అంటూంటే, అధికారమే ఇస్తే వి. కె. డి ని అధికార కాంగ్రెసుతో కలిపివేయడానికి కూడా సంసిద్ధంకండి.

అయితే శ్రీ చరణ్‌సింగ్ కావాలో వి. కె. డి. లో మిగిలిన వర్గులు ఎటికి వెళ్ళడం లేదు.

## కొత్త కాంగ్రెసుకు కేరళలో హెచ్చుగా విజయావకాశాలు

### రాష్ట్ర నాయకుని అభిప్రాయం

కొచ్చిన్, జనవరి 2— కేరళ పెప్సెంబరులో జరగనున్నట్టి లోకసభకు మధ్యంతరం ఎన్నికలు జరిగినప్పుడుకన్నా ఉపారి లోకసభకు జరిగే ఎన్నికలలో పెద్ద విజయాలు వచ్చాయని కేరళ అధికారాలు హెచ్చుగావున్నట్లు కేరళ అధికార కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. కె. ఆంటోనీ నేడిక్కడ ప్రకటించారు.

## ఉమ్మడి ఆశయాలుగల పార్టీలతో ముస్లింలీగ్ ఎన్నికల పొత్తు

### పార్టీ ప్రధాన కార్యదర్శి వెల్లడి

న్యూఢిల్లీ, జనవరి 2— మధ్యంతరం ఎన్నికలలో ఉమ్మడి ఆశయాలుగల పార్టీలతో ముస్లింలీగ్ ఎక్కడైనా పరస్పర చేతులు కలపగలదని ఇండియన్ యూనియ

## తెలంగాణా సమస్యపై ప్రధాని కొత్త ప్రతిపాదనలు

హైదరాబాద్, జనవరి 2— తెలంగాణా సమస్యపై ప్రధాని కొత్తగా చేసిన ప్రతిపాదనల పట్ల ప్రజాసమితి కార్యవర్గంలో హెచ్చు మంది విముఖతను ప్రదర్శించినట్లు తెలుస్తున్నది.

1977లో కాక 1972లో తెలంగాణా భవిష్యత్తు నిర్ణయాన్ని గైకొని అవకాశాన్ని ప్రధాని ఇస్తే, అపుడు ఆ ప్రతిపాదనను ఆమోదించవచ్చునని కొందరు అన్నారు.

ప్రధాని ప్రతిపాదనలు: (1) తెలంగాణా ప్రాంతంనుంచి తెలంగాణా ప్రజాసమితి లోకసభ ఎన్నికలకు అధికారిక్యా పోటీ చేయరాదు. (2) ప్రధాని ఎనిమిది సూత్రాల పథకాన్ని 1977 వరకు అమలు జరిపి చూడాలి. (3) 1977 లో తెలంగాణా శాసన సభలో మూడింట రెండు వంతుల మంది నిర్ణయించాలి.

## తెలంగాణాసమస్యపై ప్రధాని వైఖరి

బందరు సభలో శ్రీ లచ్చన్న విమర్శ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

బందరు, జనవరి 2—రాష్ట్ర స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ గౌతు లచ్చన్న నేడిక్కడ మాట్లాడుతూ తెలంగాణా సమస్య రాజకీయ సమస్య కాదని, జాతీయ సమస్య అని అన్నారు.

శాసన సభను రద్దు చేసే హక్కు, అధికారం ఇందిరకున్నాయి, ముఖ్యమంత్రికిగాని లేకపో శ్రీ లచ్చన్న విమర్శించారు.

ప్రస్తుత పరిస్థితులలో తెలంగాణా సమస్యపై ప్రధాన మంత్రితో శ్రీ చెన్నారెడ్డికి చర్చలు జరిపే అధికారం లేదని పేర్కొన్నారు.

రాజకీయ ఫిరాయింపుల ఎన్నికల దుష్పరిణామాలు ఇందిర తన అధికారాన్ని నిలబెట్టుకోవడానికి తెలంగాణా సమస్యను ఎరగా పెట్టి డాక్టర్ చెన్నారెడ్డితో లాలూచీ పడుతున్నట్టు శ్రీ లచ్చన్న ఆరోపించారు.

శ్రీమతి ఇందిర వలలో పడవద్దని డాక్టర్ చెన్నారెడ్డికి ఆయన సలహా ఇచ్చారు.

ఒకవేళ డాక్టర్ చెన్నారెడ్డి ప్రధానికి అనుకూలంగా నిర్ణయం గైకొంటే ప్రజలను మోసగించడమే అవుతుందని అంటూ శ్రీ లచ్చన్న ప్రజలు ఎదురుపాటు లేకుండా వుండాలని రాష్ట్ర ప్రతిపక్ష నాయకుడు పేర్కొన్నారు.

## జాతీయ, ప్రగతిశీల పార్టీలకు తోడ్పాటు

సినిమా పరిశ్రమ వైఖరిపై శ్రీ జోహార్ ప్రకటన

బొంబాయి, జనవరి 2— "తమ త్రిమూర్తి కార్యక్రమాన్ని" సమర్థించిన జాతీయ, అభ్యుదయకర పార్టీలను సినిమా పరిశ్రమ సమర్థించాలని ఇండియన్ మోషన్ పిక్చర్స్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ ఐ. ఎస్. జోహార్ నేడు ప్రకటించారు.

వచ్చే అయిదు సంవత్సరాలలో మొత్తం దేశంలో 50,000 సినిమా హాల్స్ నిర్మాణం, చిత్ర నిర్మాణానికి బ్యాంకులనుంచి అప్పులు, వినోదపు పన్నులో గణనీయమైన తగ్గింపు సమర్థించే పార్టీకి తాము తోడ్పడగలమని శ్రీ జోహార్ అన్నారు.

మద్రాసు, కలకత్తాలలో సినిమా పరిశ్రమ నాయకులను సంప్రతించిన తరువాత తమ అభ్యర్థులను నిర్ణయించగలమనియన అన్నారు.

## ప్రధాని నాయకత్వం వహిస్తున్న ప్రభుత్వం ఏమిటి?

శ్రీ జార్జి ఫెర్నాండెజ్ ప్రశ్న

బొంబాయి, జనవరి 2—ప్రధాని శ్రీమతి ఇందిర అవిర్భర్మ ప్రభుత్వానికి నాయకత్వం వహిస్తున్నదో, లేక మామూలు ప్రభుత్వానికి నాయకత్వం వహిస్తున్నదో స్పష్టీకరించవలసి వుందని ఎస్. ఎస్. పి. నాయకుడు శ్రీ జార్జి ఫెర్నాండెజ్ నేడు రాష్ట్రపతికి విజ్ఞప్తి చేశారు.

## ప్రధానికి పోటీ

యు. పి. పాత కాంగ్రెసు నాయకుడు శ్రీ బనారసిదాస్ వివరణ

లక్నో, జనవరి 2— ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీతో పోటీచేయడానికి ప్రతిపక్ష పార్టీల ఐక్య సంఘటన అభ్యర్థిని నిర్ణయిస్తామని యు. పి. పాత కాంగ్రెసు నాయకుడు శ్రీ బనారసిదాస్ నేడు వెల్లడించారు.

రద్దు అయిన లోకసభలోని ఏడుగురు పాత కాంగ్రెసు సభ్యులకు తిరిగి టిక్కెట్లు యిస్తామని ఆయన అన్నారు. అయితే వారిలో ఒకరిద్దరు పోటీ చేయకపోవచ్చునని అన్నారు.

వి. కె. డి తో ఎన్నికల పొత్తు విషయం గిలచివే అభిప్రాయాన్ని ఆయన వ్యక్తపరిచారు.

యు. పి. లో కొత్త కాంగ్రెసుకు 15 సీట్లకు మించి రావని ఆయన అన్నారు.

## బొంబాయినుంచి శ్రీ ఎస్. కె. పాటిల్ పోటీ

బొంబాయి, జనవరి 2— బొంబాయి లోని అయిదు లోకసభ స్థానాలకు రెండు మూడు స్థానాలలో పాత కాంగ్రెసు పోటీ చేయవచ్చు.

దక్షిణ బొంబాయి, సెంట్రల్ బొంబాయిలో పార్టీ పోటీ చేయవచ్చు.

దక్షిణ బొంబాయినుంచి తిరిగి తాను పోటీ చేయ సంకల్పించానని శ్రీ ఎస్. కె. పాటిల్ పేర్కొన్నట్టు తెలుస్తున్నది, ఆ విషయంలో ఆయన పట్టుదలను కూడా ప్రదర్శిస్తున్నారు.

ఆస్థానంనుంచి లోకసభకు గెలిచిన శ్రీ జార్జ్ ఫెర్నాండెజ్‌ను మరొక స్థానం చూడాలనేవారిలో పాత కాంగ్రెసు కోరవచ్చు. బీహార్ నుంచి ఆయనను పోటీ చేయమని కోరవచ్చు.

## రాజ్యసభ ప్రత్యేక సమావేశం

రాష్ట్రపతికి శ్రీ ఎస్. ఎన్. మిశ్రా విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జనవరి 2— కేంద్ర ప్రభుత్వం పై తాను చేసిన ఆరోపణలను పరిశీలించి నిమిత్తం రాజ్యసభను సమావేశపరచాలని ప్రతిపక్ష నాయకుడు శ్రీ ఎస్.ఎన్. మిశ్రా నేడు రాష్ట్రపతికి విజ్ఞప్తిచేశారు.

రాష్ట్రపతికి ఆయన ఒక లేఖవ్రాస్తూ లోకసభ రద్దు అయిన తరువాత ప్రభుత్వం రాజ్యసభ పరిశీలనకు లోబడకూడదని శ్రీ మిశ్రా పేర్కొన్నారు.

## కలకత్తాలో ఇరువురి హత్య

కలకత్తా, జనవరి 2—కడచిన 24 గంటలలోను పరస్పరం, పోలీసులతోను జరిగిన సంఘటనలలో ఒక కార్మిక నాయకుడితో సహా ఇద్దరు మరణించగా 11 మందికి గాయాలు తగిలినాయి.



శ్రీ తిరుపతి వేంకట కవుల శత జయంత్యుత్సవ సందర్భంలో తెనాలి జూనియర్ కళాశాలలో జరిగిన సభలో శ్రీ తుమ్మల సీతారామమూర్తి ప్రసంగిస్తున్న దృశ్యం

## శ్రీ బాజ్‌పాయ్ లోకసభకు పోటీ

పాత కాంగ్రెసు సమర్థన

లక్నో, జనవరి 2— జనసంఘం అధ్యక్షులు శ్రీ అటల్ బిహారీ వాజ్‌పాయ్, కార్యదర్శి శ్రీ నానాజీ దేశ్‌ముఖ్, ఎస్. ఎస్. పి. మాజీ కార్యదర్శి శ్రీ రామ్ సేవక్ యాదవ్, గోరఖ్‌పూర్ దేవాలయం మహంత్ శ్రీ విద్యానాథ్‌లకు లోకసభ ఎన్నికలలో పోటీ పెట్టరాదని యు. పి. పాత కాంగ్రెసు నిర్ణయించింది.

యు. పి. లో సీట్ల సర్దుబాట్ల విషయంలో జనసంఘం, బి. కె. డి సంయుక్త పోరాటపార్టీతో సంప్రదింపులు జరపాలని పాత కాంగ్రెసు నిర్ణయం చేసింది.

అన్ని పార్టీలకు వర్తించేటట్టు సీట్ల కూడిక నేడు 11 వ తేదీన ప్రకటిస్తారు.

## ఎన్నికలలో కొత్త కాంగ్రెసుకు మెజారిటీ

రాకపోవచ్చునని ముస్లింలీగ్ కార్యదర్శి వివరణ

న్యూఢిల్లీ, జనవరి 2—మధ్యంతర ఎన్నికలలో కొత్త కాంగ్రెసుకు, పూర్తి మెజారిటి రాకపోవచ్చునని ప్రధాని ఇందిరా గాంధీ చేసిన ప్రకటనపట్ల ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ కార్యదర్శి శ్రీ ఇబ్రహీం సులేమాన్ సయిత్ సందేహం వ్యక్తపరిచారు.

గ్రాండ్ ఎలయన్స్‌తో పోటీకి ఇందిరా గాంధి కాంగ్రెసుకు ప్రజలలో హెచ్చు వలసుకుడి వున్నట్టయితే ఒకే పార్టీకి కేంద్రంలో మెజారిటి వచ్చే అవకాశం లేదని ఆయన అన్నారు.

## "అధికార కాంగ్రెసును వ్యతిరేకించే ఏ పార్టీతోనైనా పొత్తుకు సిద్ధం"

ఎస్. ఎస. పి. నాయకుడు రాజ్‌నారాయణ్ ప్రకటన

బొంబాయి, జనవరి 2— లోకసభకు జరిగే మధ్యంతరం ఎన్నికలలో అధికార కాంగ్రెసును వ్యతిరేకించే ఏ పార్టీతో నైనా తాము పొత్తు పెట్టుకొని సీట్ల విషయంలో సర్దుబాటు చేసుకొనగలమని సంయుక్త సోషలిస్టు పార్టి నాయకుడు శ్రీ రాజ్ నారాయణ్ నేడిక్కడ ప్రకటించారు.

"ఇందిర ప్రభుత్వాన్ని తొలగించి, విస్తృత ప్రజాధరణ కార్యక్రమాలను అమలు పరచగల ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడమే మా లక్ష్యం" అని ఆయన స్పష్టీకరించారు.

పోలింగ్ అయిన తరువాత అధికార కాంగ్రెసు ఇస్తామని చెప్పిన సీట్ల పంపకాలు సర్దుబాటు చేసుకొనగలమని సంయుక్త సోషలిస్టు పార్టి నాయకుడు శ్రీ రాజ్ నారాయణ్ అభిప్రాయపడ్డారు.

## బీహార్‌లో 29 స్థానాలకు స్వతంత్రపార్టీ పోటీ

పాట్నా, జనవరి 2— బీహార్‌లోని 53 స్థానాలలో 29 స్థానాలకు పోటీచేయాలని బీహార్ స్వతంత్ర పార్టీ కార్యవర్గం నేడు నిర్ణయించింది.

ఎన్నికల సర్దుబాట్లపై కొత్త కాంగ్రెసు, కమ్యూనిస్టు పార్టీ మినహా మిగిలిన పార్టీలతో స్వతంత్ర పార్టీ సంప్రతింపులు జరుపుతున్నది.

## మోహన్ ధారియా పోటీ: సోషలిస్టు ఫోరమ్ నిరసన

పూనా, జనవరి 2-రానున్న మధ్యంతరం ఎన్నికలలో పోటీ చేయడానికి శ్రీ మోహన్ ధారియా, శ్రీ అనంతరావు పాటిల్ అభ్యర్థిత్వాలను విపానసభ చేయడాన్ని అధికార కాంగ్రెసు డి. పి. విపానసభ పూనా జిల్లా సోషలిస్టు ఫోరమ్ నేడు గట్టిగా వ్యతిరేకించింది.

## వేములవాడ సమితిలో నిమ్మపల్లి ప్రాజెక్టు పని

వచ్చే నెలాఖరుకు ప్రారంభం కాగలదట

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

వేములవాడ, జనవరి 3— కరీంనగరం జిల్లా వేములవాడ పంచాయతీ సమితిలోని కమ్మపల్లి ప్రాజెక్టుకు మైనరీ ప్రాజెక్టుకింద 25 లక్షల వ్యయం కాగలదని అంచనా వేశారని, అయితే తేదీ వరకు దీనిని పరిశీలించి వచ్చే నెలాఖరుకు పని ప్రారంభం కాగలదని, ఈ ప్రాజెక్టు వలన వేల కొలది ఎకరాలకు నీటి వసుపాయం కలుగగలదని పిరిపిల్ల నియోజకవర్గానికి చెందిన శాసన సభ్యులు శ్రీ ఏ.హెచ్. రాజేశ్వరరావు తెలియచేశారు.

### నీటి సదుపాయం

వేములవాడ, జనవరి 3—స్థానిక హరిజనవాడకు నీటి కొరకు వసుపాయానికి ప్రాంతీయ సంఘానికి కొందరు ప్రతినిధులు చేసిన విజ్ఞప్తిని పరిశీలించి ప్రాంతీయ సంఘం అభ్యర్థను తిరస్కరించడానికి అంగీకరించినట్లు శ్రీ ఏ.హెచ్. రాజేశ్వరరావు పేర్కొన్నారు.

### హర్తాళ్

వేములవాడ, జనవరి 3— సుమారు అయిదువేల మంది చేనేత వస్త్రోత్పత్తి వర్తకులు, చేనేతకార్మికులు చేనేత సంఘం కార్యకర్తలు ఇటీవల సిరిసిల్ల పట్టణంలో నూలుధర హెచ్చింపుపట్ల నిరసనగా హర్తాళ్ జరిగింపుట జరిపారు.

ఊరేంపుకు వర్తక్ర ఉద్యోగస్థరయ్య గుప్తే రాజయ్య, తుమ్మిక్యాల రామారావు, చీరాల రాజేశం, కొండా శంకరయ్య ప్రభృతులు నాయకత్వం వహించారు.

ఆరోజున చేనేత మిల్లులను, చేనేత వస్త్ర విక్రయశాలలను అన్నిటిని మూసి వుంచారు.

సహకార సంఘాల సిరిసిల్ల వస్త్రోత్పత్తి వర్తకులు, చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం సానుభూతితో పరిష్కరించవలెనని అన్నారు.

చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు శ్రీ గిడదాస్ గంగారం కార్యదర్శి శ్రీ పెంటన్న ప్రభృతులు హర్తాళ్ ప్రసంగించారు.

సిరిసిల్ల తహశీల్దారు శ్రీ ఏ. మదర్సినవాకు తమ కోర్కెలను వివరిస్తూ ప్రభుత్వానికి ఒక విజ్ఞాపన పత్రాన్ని అందచేశారు.

### విద్యుచ్ఛక్తి సంఘం

వేములవాడ, జనవరి 3— అమెరికా సహాయంతో నెలకొల్పిన ఆంధ్రప్రదేశ్‌లోని ఏకైక గ్రామీణ విద్యుచ్ఛక్తి సహకార సంఘం డైరెక్టర్ల సమావేశం ఇటీవల సిరిసిల్లలో కరీంనగరం జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. మల్లిఖార్జున్ అధ్యక్షతన జరిగినది.

బోర్డు కార్యక్రమాలను విజయవంతంగా అమలుపరచడానికి గైకొనవలసిన చర్యల గురించి సీరు ప్రధానంగా చర్చించారు.

సమావేశానికి దాదాపు బోర్డ్ డైరెక్టర్లందరు హాజరయ్యారు.

### కాలేజి

వేములవాడ, జనవరి 3— కరీంనగరం జిల్లా సిరిసిల్ల పట్టణ జనసంఖ్య దాదాపు 22 వేలు అయినా ప్రభుత్వం ఇక్కడ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయకపోవడం శోచనీయమని, ఇంకను తక్కువ జనాభా ప్రదేశాలలో డిగ్రీ కళాశాలను ఏర్పరచారని, స్థానిక జూనియర్ కాలేజీ విద్యార్థులకు ఇక్కడ విద్యాభ్యాసం పూర్తియ్యాక ఇంటర్ చోట్లకు వెళ్ళి విద్యాసంపాదించడం ఎక్కువ వ్యయ, సమయాలతో కూడుకొన్నదని, ప్రభుత్వం ఈ విద్యాసంవత్సరం నుంచి జూనియర్ కాలేజీని డిగ్రీకళాశాలగా మార్చివేయవలెనని కళాశాల విద్యార్థిపోషక సంఘం సభ్యులు శ్రీరుద్ర శంకరయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

### సంతాపసభ

వేములవాడ, జనవరి 3— సిరిసిల్లలో ఇటీవల మార్కండేయ ఆలయంలో శ్రీ మళ్ళయ్య సద్గురు గీతాశ్రమ స్థాపన పరమహంస సచ్చిదానందయోగి ప్రియశిష్యులు, కొత్తపల్లి సచ్చిదానంద ఆశ్రమం సంస్థాపకులు శ్రీ కాంతానందస్వామి సంతాపసభ మొన్న జరిగినది. ఈ సంతాప సభకు శ్రీమాన్ అవి పరమేశ్వరాచార్య అధ్యక్షతవహించారు.

## విజయవాడ స్టేషన్‌కు కొత్త గుడ్సుషెడ్

కార్యాలయానికి శ్రీ ఆర్. శ్రీనివాసన్ ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, జనవరి 2—మూడు లక్షల ఏభైవేల రూపాయల వ్యయంతో నిర్మించబడిన రైల్వే గుడ్సు షెడ్డును, కార్యాలయ భవనానికి నేడు సాయంత్రం దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్ మానేజరింగు డైరెక్టరు శ్రీ ఆర్. శ్రీనివాసన్ ప్రారంభోత్సవం చేశారు.

దక్షిణ మధ్య రైల్వేలో విజయవాడ స్టేషన్ ప్రయాణ స్థానాన్ని వహిస్తున్నదని పారితోషికం రెండు కోట్ల నలభై లక్షల రూపాయల అదాయాన్ని తీసుకు వస్తున్నదని అన్నారు. దినమొకు 20 కోట్లు అదాయమని అన్నారు. వెలుపు ఎడం లక్షలు సరకుల ద్వారాను రెండు లక్షలు ప్రయాణీకుల ద్వారాను రాబడివస్తున్నదని తెలియజేశారు.

ప్రస్తుతం నిర్మించిన గుడ్సు షెడ్డులో రోజుకు 38 వేగన్లలో ఎగుమతి, దిగుమతులు చేయవచ్చునని అన్నారు పాతిక 13 వేల వెగన్లలో ఇక్కడ నుంచి పదుకులు ఎగుమతి అవుతున్నవని, ప్రయాణీకులకు అధిక సౌకర్యాలను సమకూర్చుటకు రైల్వే అధికారులు పాటుపడ గలరని ఆయన పేర్కొన్నారు.

సమావేశానికి రైల్వే చీఫ్ ఇంజనీర్ శ్రీ ఎం. ఆర్. రెడ్డి అధ్యక్షత వహిస్తూ, నియ్యం, రసాయనిక ఎరువులు అధికంగా ఎగుమతి, దిగుమతులు అవడంవల్ల కొత్త గుడ్సు షెడ్ నిర్మాణావశ్యకత ఏర్పడినదని అన్నారు.

సత్యనారాయణపురం రైల్వే స్టేషన్‌ను అక్కడినుంచి తొలగించి, ఆ రైలు మార్గాన్ని ప్రజలకు రద్దుగా మార్చాలన్న సూచన వచ్చింది. అది ఆచరణ యోగ్యమో కాదో ఆలోచించవలసి వున్నదని ఆయన పేర్కొన్నారు.

సెమినర్ రైల్వే వినియోగదారుల సలహా సంఘం సభ్యుడు శ్రీ మంకర కనకారావు మాట్లాడుతూ, 60 ఏళ్ళ అనంతరం కొత్త గుడ్సుషెడ్డు ఏర్పాటైన అసీసు సమకూరడం ముదావహమని అన్నారు.

రైల్వే ఇంజనీర్ శ్రీ జి. జి. రావు మాట్లాడుతూ విజయవాడ రైల్వే స్టేషనుకు మధ్యలో వుండకపోవడం అనేక సమస్యలను ఎదుర్కొన వలసివస్తున్నదని అన్నారు. త్వరలో విజయవాడ-మద్రాసు లైనును విద్యుదీకరణ చేయనున్నట్టు ఆయన వివరించారు.

డివిజనల్ కమర్షియల్ సూపరింటెండెంటు శ్రీ యస్. ఏ. బి. కాశీ స్వాగతం చెబుతూ వర్తకులు సరకులను నిల్వ వుంచుకొనేందుకు గుడ్సులో సౌకర్యం వుండేదికాదని, కొత్త షెడ్డు నిర్మాణంవల్ల ఆ కొరత తీరగలదని గుడ్సుషెడ్ పొడవు మూడు వందల అడుగులని తెలియజేశారు.

## జనసంఘం కార్యవర్గం

విజయవాడలో 7, 8 తేదీలలో సమావేశం కాగలదట

హైదరాబాద్, జనవరి 2— జనసంఘం రాష్ట్ర కార్యవర్గం ఇంతకుముందు ప్రకటించినట్లుగా జనవరి 9 10 తేదీలలో కాకుండా జనవరి ఏడు, ఎనిమిది తేదీలలో సమావేశమవుతుందని అన్నారు.

సంక్రాంతి పండుగ సందర్భంగా జనవరి తొమ్మిదవ తేదీనుంచి అయిదురోజుల పాటు ఆంధ్రప్రాంతంలో దుకాణాలు, సంస్థల బదులు పని గంటలకు సంబంధించిన కొన్నివిజ్ఞాపనలను రాష్ట్ర ప్రభుత్వం సమర్పించింది.

## బీహార్‌లో 45 సీట్లకు పోటీ

కొత్త కాంగ్రెసు నిర్ణయం

పాట్నా, జనవరి 2— బీహార్‌లోని 53 లోకసభ స్థానాలకు 45 స్థానాలకు పోటీచేయాలని బీహార్ కొత్త కాంగ్రెసు నిర్ణయించినట్టు తెలుస్తున్నది.

మిగిలిన స్థానాలను శ్రీ దరోగారాయ్ మంత్రి వర్గాన్ని సమర్థించిన పార్టీలకు ఇస్తారు.

## రాజస్థాన్ అసెంబ్లీకి ఎన్నికలు

జనసంఘం తీర్మానం

జైపూర్, జనవరి 2— లోకసభ మధ్యంతరం ఎన్నికలతోపాటు రాష్ట్ర శాసనసభకు కూడ జరపాలని రాజస్థాన్ జనసంఘం పార్లమెంటరీ బోర్డు నేడు తీర్మానించింది.

## 37 లక్షల మంది కొత్త వోటర్లు

ఉత్తరప్రదేశ్‌లో

లక్నో, జనవరి 2— 37 లక్షల మంది ఉత్తరప్రదేశ్‌లో ఓటింగ్ హక్కునుకొత్తగా పొందారు

1967 జనవరి ఎన్నికలలో రాష్ట్ర శాసన సభకు 4 కోట్ల 21 లక్షల మంది ఓటు చేశారు. ఆ సంఖ్య ఇప్పుడు 4 కోట్ల 55లక్షల మందికి పెరిగింది.

## కొత్త కాంగ్రెసు, బంగ్లా కాంగ్రెసు నాయకుల చర్చలు

కలకత్తా జనవరి 2— పశ్చిమ బంగాళలో మధ్యంతరం ఎన్నికలలో అనుసరించవలసిన ఉమ్మడి కార్యక్రమాల మీద కొత్త కాంగ్రెసు, అధికార కాంగ్రెసు పక్షాల మధ్య నేడు మూడు గంటలసేపు చర్చలు జరిగినాయి.

చర్చలు తిరిగి సోమవారంనాడు జరుగుతాయి

## మద్రాసులో వెచ్చాలుల దొంగబంగారం స్వాధీనం

మద్రాసు, జనవరి 2— పిన్న ఇక్కడి సెంట్రల్ స్టేషన్ సమీపాన ఒక టాక్సీ నుంచి దిగిన ఒక వ్యక్తినుంచి కస్టమ్సు అధికారులు దాదాపు రెండు లక్షరూపాయల విలువగల వెచ్చాలుల బంగారాన్ని స్వాధీనం చేసికొన్నారు. ఆ వ్యక్తిని అరెస్టు చేశారు.

ఈ బంగారు కడ్డీలను సత్యమితీలంనుంచి మద్రాసుకు తీసికొనివచ్చారని దురాక్రమణంతో నట్టిని తీసికి బంగారం అక్రమంగా రవాణా అవుతున్నదని.

కడిపిన ఎక్కిళ్ళలోపల పరిశీలనలో సెమ్మెత్తలో దొంగ బంగారాన్ని పట్టుకొనడం ఇది మూడవదయ్యాయం.

## చిన్న కమతాలపై కౌలు రద్దు

బీహార్ ప్రభుత్వంచే ఆర్డినెన్స్ జారీ

పాట్నా, జనవరి 2— బీహార్ పాలకుల వసుపాయంగల ప్రాంతంలో 3.5 ఎకరాలకు, మెట్టప్రాంతంలో ఏడు ఎకరాలకు కౌలును నిషేధిస్తూ బీహార్ ప్రభుత్వం నేడు ఆర్డినెన్సును జారీచేసింది.

ఈ ఆర్డినెన్సు జనవరి ఒకటవ తేదీ నుంచి అమలులోకి వస్తుంది.

## గ్లాస్గోలో ఫుట్‌బాల్ స్టేడియంలో ప్రమాదం: 66 మంది దుర్మరణం

గ్లాస్గో, జనవరి 2— నగరంలోని రెండు ఫుట్‌బాల్ జట్ల మధ్య నేడు ప్రారంభమైన బాలీబాల్ ఆటలోపోటీలు ముగిసిన సందర్భంలో ఒక స్టాండ్ విరిగి మీదపడగా 66 మంది మృతి చెందారు. పలువురికి గాయాలు తగిలాయి.

## పథకాలకోసం సర్వేలు

జాతీయ బాంకులకు శ్రీ చవాన్ సూచన

పై (మహారాష్ట్ర), జనవరి 2 — వ్యవసాయదారులకు స్వయం ఉపాధి కల్పించుకొనే వ్యక్తికి, వెనుకబడిన ప్రాంతాలలోని లేమిపారిశ్రామికవేత్తలకు తక్కువ ధరలకే అనేక పనులను రూపొందించే వివిధ ప్రాంతాలలో సర్వేలు నిర్వహించాలని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ చవాన్ జాతీయం చేయబడిన బ్యాంకులకు సూచించారు.

మహారాష్ట్ర బ్యాంకు 200 వ బ్రాంచిని ప్రారంభిస్తూ బ్యాంకు సిబ్బంది వ్యవసాయదారులు, పారిశ్రామిక వేత్తల పరిస్థితులను అధ్యయనం చేయాలని ఆయన అన్నారు

## గాంధి పర్వతంపై ఆయుర్వేద వైద్యశాల

విజయవాడ, జనవరి 2— ఆయుర్వేద పరిశోధన కేంద్రాన్ని ఆంధ్రలో నెలకొల్పాలని, నిన్న అదియం గాంధి పర్వతంపై పిల్లల ఆధిక వైద్య కేంద్రానికి ప్రారంభోత్సవం చేస్తూ కేంద్రమంత్రి డాక్టర్ కె.ఎల్. రావు పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో కుష్ఠు వ్యాధులు ఇంకా రాష్ట్రాలలో కంటే అధికంగా వున్నాయని, వాటిని నివారించుటకు తగిన శ్రద్ధ గైకొనాలని ఆయన అన్నారు

కొండక శ్రీ మల్లాది వెంకటభూషణరావు స్వాగతం చెప్పారు.

అమాత్యులు డాక్టర్ ఎకారకుంద్ర కేశవరావు ఆయుర్వేద ప్రాముఖ్యాన్ని వివరించారు.

శ్రీయుతులు డాక్టర్ వెంకటి సూర్యనారాయణ ముక్కామల నాగభూషణం, డాక్టర్ వై. సూర్యనారాయణరావు, వెంకటి శ్రీనివాసమూర్తి ప్రభృతులు ప్రసంగించారు. సభలాన్ని ఆంధ్రీ చేశారు

## కొత్తపేట తాలూకా సహకార బ్యాంకి

కొత్త పాలకవర్గం ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

అంబాజీపేట జనవరి 3 — తూర్పు గోదావరిజిల్లాలో కపేట తాలూకా సహకార భూమి అనేక బ్యాంకి ఎన్నికలు మొన్న జరిగాయి

కోఆపరేటివ్ సబ్ రిజిస్ట్రారు శ్రీ పి. వెంకట్రావు ఎన్నికలను నిర్వహించారు ఈ క్రిందివారు ఏకగ్రీవంగా పాలకవర్గానికి ఎన్నికయారు.

అధ్యక్షులు : వంబూరి రామలింగం, ఉపాధ్యక్షులు : శ్రీ తిరువర్తి సత్యనారాయణమూర్తి కోశాధికారి : శ్రీ ముత్యాల వెంకట్రావు.

డైరెక్టర్లు : శ్రీయుతులు చింతం రామారావు దెందులూరి వీరభద్రరావు పక్కలంక ప్రేమలకరం, గారపాటి అప్పుబాబాదిరి, పేరిపల్ల మల్లిరాజు కర్రి రమణారెడ్డి.

## నాగార్జునసాగర్ 'సంఘ మిత్ర స్టోర్సు'

కొత్త పాలకవర్గం ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయవాడ, జనవరి 3— నాగార్జునసాగర్ కన్సూమర్సు కోఆపరేటివ్ సెంట్రల్ స్టోర్సు "సంఘమిత్ర" కు డైరెక్టర్ల ఎన్నికలు మొన్న జరిగాయి

14 మంది డైరెక్టర్లకు 77 మందినామినేషన్లు దాఖలు చేసి పోటీలో 57 మంది నిలిచారు.

స్టోర్సు మెంబర్ల సంఖ్య 2 693, పోలైన ఓట్ల సంఖ్య 1553

ఈ కింద వారు డైరెక్టర్లుగా ఎన్నికయారు : శ్రీ డి. వి. ఎస్. రాజు అధ్యక్షులు, శ్రీ కె. రామచంద్రరావు- ఉపాధ్యక్షులు, శ్రీ పి. వి. పాండురంగారావు- కోశాధికారి

డైరెక్టర్లు : శ్రీయుతులు ఎం. జానకిరావు, ఎస్. అప్పారావు, డి. దొరైస్వామి, టి. నీలకంఠం, ఎ. మల్లారావు, ఆర్. ఆంజనేయులు, వై. రాజారావు, కె. గోపాలరావు కె.ఎస్. ప్రభాకరరావు.

సహకార సంఘాల డిప్యూటి రిజిస్ట్రారు శ్రీ జి. వి. కృష్ణారావు, సోర్సు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ వి. కరుణాకరు అధ్యక్షతన ఎన్నికలను నిర్వహించారు.

## భద్రాచలంలో గోల్డన్ టుబాకో కంపెనీ స్థాపన

భద్రాచలం, జనవరి 3 ఇక్కడి వైకుంఠ ఏకాదశి ఉత్సవ సందర్భంగా నెలకొల్పబడిన స్థలంలో గుంటూరు గోల్డన్ టుబాకో కంపెనీవారు నెలకొల్పిన పొగాకు స్థానిక రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు శ్రీ పైడి నీలాచలమూర్తి ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భ స్థలంలో శ్రీనివాసయ్యలు వారు, ఆరోగ్యశాఖవారు, వృత్తులశాఖవారు కలుసుకొని యంత్రశాఖవారు తమ స్టాల్సును నెలకొల్పారు.

దేవస్థాన ధర్మకర్తల బోర్డు అధ్యక్షులు శ్రీ ఎస్. యిలాలాలారావు, దేవస్థాన ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ టి. నాగిరెడ్డి నేడిక్కడ స్టాల్సును ఆరంభించారు


## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజాపనుల శాఖ (రహదార్లు మరియు భవనములు)

నేషనల్ హైవేస్ సర్కిలు,

సూపరింటెండింగు ఇంజనీరువారి కార్యాలయము,

గుంటూరు-4.

## సవరణ

3-10-70 తేదీన ఈ కార్యాలయమునుండి జారీచేయబడిన టిక్ టెండరు నోటీసు నంబరు మోహ మరియు రెండవ అయిటమున టెండర్లు తీసుకొనుట మొదలగు అంశము తేదీలు ఈ క్రింది విధముగా సవరింపబడినవి.

మొదటి రెండు పనులు

1. విజ్ఞాన గోదావరిజిల్లాలో జాతీయరహదారి నెం. 5 మద్రాసు-కలకత్తా రోడ్డుకి కి.మీ 79.51 నుంచి 111.60 కిమీ (మైలు 317/0 నుండి 357/0) వరకు వెడల్పుచేయుట మరియు బలపరచుట.

2. విశ్వాసు గోదావరి జిల్లాలో జాతీయ రహదారి నెంబరు. 5 మద్రాసు-కలకత్తా రోడ్డు కి.మీ 116.531 నుంచి 141.00 మైలు 340/1 నుంచి 356/3+(40) వరకు గల కలపవు భాగాను వెడల్పుచేయుట మరియు బలపరచుట

1 టెండర్లు తీసుకొనుటకు ఆఖరు తేది 3-2-71

2 టెండరు షెడ్యూళ్ళ కొరకు దరఖాస్తులు తీసుకొనుటకు ఆఖరు తేది 20-1-71

3 టెండరు షెడ్యూలు ఇచ్చు తేదీలు 23-1-71 నుండి 29-1-71 వరకు

ఈ వివరములలో మార్పులేదు.

(సం) టి. శ్రీనివాస మొదలి.

సూపరింటెండింగు ఇంజనీరు.

జాతీయ రహదార్లు సర్కిల్, గుంటూరు-4

31-12-70



## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజాపనుల శాఖ (రహదార్లు మరియు భవనములు)

## చిన్న టెండరు నోటీసు 13/70-71

టెండరుగారు : "మూవర్సేవ్ టెండరు నెం: 21044

నీటుపేసిన టెండర్లు "లంప్‌సమ్" కంట్రాక్టు పద్ధతిపై గుంటూరు రహదార్లు, భవనముల శాఖ, నేషనల్ హైవేస్ సర్కిలు సూపరింటెండింగు ఇంజనీరువారిచే ఈ క్రింద మదిహరించిన పనులకు ఎదురుగా సూచించిన ప్రకారము రిజిస్టరు అయిన కంట్రాక్టర్లనుండి తేది 12-2-71 మధ్యాహ్నము 3 గంటలవరకు (I. S. T.) గుంటూరులో వారి ఆఫీసువద్ద తీసికొనబడును. టెండర్లు అదే రోజున మధ్యాహ్నము 3-30 గంటలకు తెరువబడును.

టెండరు షెడ్యూలులు కోరువారు తాము ఏవిధ పనులకు సరియగు క్లాసులో కంట్రాక్టరుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్ర

## శ్రీకాకుళంజిలాలో ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

శ్రీకాకుళం జనవరి 3 — ప్రభుత్వం ప్రకటించిన ధరలమేరకు రైతులనుంచి ధాన్యం విల్వలుకొనుగోలు చేయడానికి ఆహారకార్పొరేషన్ ఒక పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు జరుపుతున్నప్పటికి రాష్ట్రంలో ధాన్యం ధరలు తగ్గుముఖం పడుతున్నట్లు తెలియవచ్చింది.

శ్రీకాకుళం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి మార్కెట్టుకు వచ్చే వివిధ ధాన్యం రకాలను కొనేయడానికి ఆహారకార్పొరేషన్ పార్వతీపురం, టాలూకాలోని పార్వతీపురం, పెద బొందపల్లి గుడుగుంట్లి కొమరాడ; చినమెరంగి నాగూడ ప్రాంతాలలోను పాలకొండ టాలూకాలోని వీర పట్నం పాలకొండ నవగాం, కొల్లివలస అమదాలవలస ప్రాంతాలలోను పాత పట్నం టాలూకాలోని నస్సా కోట దర్శ లక్ష్మీపురం కోనువల్లి, పాత పట్నం, తెంబూరు, పసుందర మొదలయిన ప్రాంతాలలోను ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి వాటి ద్వారా ధాన్యం విల్వలను కొనేడు చేస్తున్నది.

పార్వతీపురానికి చెందిన అగ్రికల్చరేడింగ్ కంపెనీకి పాలకొండకు చెందిన వారణాసి సత్యనారాయణ, శ్రీకాకుళం టాలూకాకు జిల్లా కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ ధాన్యం కొనుగోలు చేయడానికి అధికారం ఇవ్వడం జరిగింది కొరవటానికు చెందిన శ్రీ ఎం. రామయ్యను, పాతపట్నానికి చెందిన వై. సుబ్బారావును, కె. గోపాలరావును, టాలుకు చెందిన తంగుడు పొంగ మూర్తిని కె. రామనాయుడును పాతపట్నం టాలూకాకు ఎకైండ్లుగా నియమించింది వారు అందరు రైతులనుంచి ధాన్యం కొనేడు చేయడానికి కావలసిన తర్ఫాటు తీసుకుంటున్నారు

ఎకటించిన రేట్లకు ధాన్యం విక్రయించవలసిందని జిల్లాలో ధాన్యం ఉత్పత్తి దార్లకు వివరించడం జరుగుచున్నది. సాధారణ రకపు ధాన్యానికి 40 రూపాయలు, సన్నపు ధాన్యానికి 52 రూపాయలు, లాంగ్‌క్లాత్ ధాన్యానికి 51 రూపాయలు, "ఆర్ ఐ ఆర్-8 రకం ధాన్యానికి 54 రూపాయలు, మధ్యరకపు రకానికి 50రూపాయలు పొందుతారు. పొట్ట ధాన్యం విల్వలకు 71 రూపాయలు మేరకు 100 కే. జి. ల (క్వింటాల్) ధరు నిర్ణయించడం జరిగింది.

## ప్రొద్దుటూరులో చేనేత కార్మికుల ఊరేగింపు

కడప, జనవరి 3 — ప్రొద్దుటూరులోని చేనేత సంఘకార్మికుల నేడు 3 వ వర్షగణ నిమిత్తం ఊరేగింపు జరిపారు. ఊరేగింపులో పట్టణంలోని చేనేత కార్మికులందరు పాల్గొని, ప్రభుత్వము మిల్లుల పోటీనుంచి కాపాడాలని, వస్త్రపై ఎగుమతి దిగుమతుల వ్యాపారాన్ని జాతీయం చేయాలని పరదేశమైన దేశంకు మాలవరసా చేయాలని ఎక్కువ్వాన్ని కొనకూడదని నినాదాలు చేశారు ఊరేగింపు అనంతరం ప్రొద్దుటూరు చేనేత పారిశ్రామికుల కార్మికుల తరపున ఒక ప్రతినిధి వంద కలెక్టరుకు కలసి కొని అయనకు సమర్పించిన విజ్ఞాపన పత్రంలో చేనేత వస్త్రాల ఉత్పత్తికి అవసరమైన దారం సిద్ధగుదుడు విక్రయించడానికి ప్రభుత్వం సత్వర చర్యలు గైకొనవలసి కోరారు చేనేత పారిశ్రామికుల కోర్కెలు వారి ఇబ్బందులు సమస్యలను మెమోరాండంలో వివరించారు. జిల్లాకలెక్టరు కలుసుకొన్న ప్రతినిధివరం లో రాష్ట్ర చేనేతకాంగ్రెస్ కార్యదర్శి శ్రీకె. వెంకటసుబ్బయ్య నిడుగురు సభ్యులు వున్నారు.

## కడప జిల్లాలో అనావృష్టి పరిస్థితి

### 106 చెరువులలో నీరులేనట్లు అధికారి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కడప, జనవరి 3 — ఇప్పటి రాయలసీమ ప్రాంతం లాలూకాలలో వర్షం తరహా వీటి వరుసగా ఉయోగపడుతున్న 106 చెరువులో దాదాపు భాగం ఎండిపోయాయని మిగిలిన వాటిలో విరు వ్యవసాయ అవసరాలకు వరి పోదని ఈ చెరువుల క్రింద వున్న 7400 ఎకరాలో వేసిన వరి పైర్లవల్ల ఎక్కువ దంట దిగుబడి అయ్యే అవకాశం లేదని కడపజిల్లా రెవెన్యూ అధికారి శ్రీ టి. వాసుదేవం ఇటీవల ఇక్కడి తెలియ చేశారు.

ఇప్పటికి లాలూకాలో ఈ సంవత్సరం వేసిన నష్ట కొంగ పైర్లు అప్రాంతంలో వేసిన వరి పైర్లు మాత్రం జిల్లా మొత్తంమీద బాగా ఎండిపోయి అధికారికంగా తెలియవచ్చినట్లు అయిన పేర్కొన్నారు

ఈ ఏడాది జిల్లాలో 3,53,800 ఎకరాలలో వేరుశనగపైరు వేశారని దిగుబడి 2 95 000 ఎకరాలలో ఈ పైరు వేశారన్నారు రాయచోటి టాలూకాలోని 1 32 000 ఎకరాలలో వేసిన వేరుశనగపైర్లు మిగతా మెట్ల టాలూకాలో వేసిన ఈ పైరుకో బాగా చూస్తే ఇక్కడి పైరు పరిస్థితి మెరుగుగా వున్నట్లు తోస్తుందని అయన చెప్పారు. మెట్ల టాలూకాలలో వేసిన వేరుశనగపైరు చూస్తే ఇక్కడి పైరు పరిస్థితి మెరుగుగా వున్నట్లు తోస్తుందని అయన చెప్పారు. మెట్ల టాలూకాలలో వేసిన వేరుశనగపైరు చూస్తే ఇక్కడి పైరు పరిస్థితి మెరుగుగా వున్నట్లు తోస్తుందని అయన చెప్పారు. మెట్ల టాలూకాలలో వేసిన వేరుశనగపైరు

జిల్లా రెవెన్యూ ఆఫీసర్ శ్రీ నాగరత్నం జిల్లాలో తొమ్మిది పైర్లు గురించి వివరాలందించి దిగుబడులకు 96 వేల ఎకరాలలో తొమ్మిదు వేలరని ఈ సంవత్సరం 200000 ఎకరాలలో ఈ పైరు వేశారని వనమూర టాలూకాలోని పొలాలలో ఈ పైరుకు వారీ ఎక్కువ చేయడం జరగిందని. అయితే దీని పరిస్థితి అంత ప్రోత్సాహకరంగావున్నట్టు తోచడం లేదని ఇక్కడి తొమ్మిది పైర్ల పరిస్థితి గురించి అధికారులు వంటి తెలిపేదేక కోసం వేచివున్నామని అయన చెప్పారు.

కడపలో 1 11 347 ఎకరాలలో వరిపైరు వేయడం జరిగిందని ఈ సంవత్సరం 1 27.600 ఎకరాలలో వరిపైరు వేశారని వీటి కొరకువల్ల, తెగుళ్లవల్ల ఎండు ఎండి దెబ్బ తిన్నదని. ఎకరాలలో పూర్తి నష్టమైనదం ఇంకా అందలేదని జిల్లా రెవిన్యూ ఆఫీసర్ చెప్పారు.

## రాజమండ్రిలో డాక్టరు రాజారావు కళాపరిషత్తు

### పోటీల ఫలితాల వివరాలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి జనవరి 3 — డాక్టరు గరికిపాటి రాజారావు కళా పరిషత్తు ద్వితీయ నాటక పోటీ ప్రదర్శనోత్సవాలు మొన్న జరుగుతి ప్రదర్శనోత్సవం సభకో జయప్రదంగా ముగిసాయి వరికు పరిషత్తు వైస్-ప్రెసిడెంట్ శ్రీ ఆర్. ఎస్. పటం అధ్యక్షత వహించారు

ఎరిషత్తు అధ్యక్షులు మునిసిపల్ కౌన్సిలర్ వైస్ చైర్మన్ శ్రీ పోతుల వీరభద్రరావు శ్రీ గిడుగు సీతారామాంజనేయులు పరిలో ప్రసంగించారు విజేతలకు బహుమతి ప్రదానం కళాపరిషత్ ఉపాధ్యక్షులు శ్రీ కోగంటి విశ్వేశ్వరరావు బహుమతి ప్రదానం చేశారు.

ఉత్తమ ప్రదర్శన: రజత సమాజ్య విజేతపట్టం వారి "పావలా",

ద్వితీయ ప్రదర్శన: శ్రీ వెంకటేశ్వర ఆర్ట్ థియేటర్సు. గుంటూరువారి "పరిష్కృతి", నటులు "పరిష్కృతి"లో రంగయ్య పాత్రధారి శ్రీ వి. వరసింహారావు. నటి: "పావలా"లో దేవుడమ్మ పాత్రధారి శ్రీమతి ఎన్. శ్యామల

నటులు- ద్వితీయ బహుమతి: ఇస్కాన్ ప్రొడక్షన్స్. ఎలూరువారి "నటన"లో రామయ్య పాత్రధారి శ్రీ అంపాటి ఉపేంద్ర గుప్త, నటి- ద్వితీయ బహుమతి: "నటన"లో లలిత పాత్రధారి శ్రీమతి ఎ. వి. లక్ష్మి

హాస్యనటుడు: శ్రీ కళాత్మోత్సవ సమాజ్య- రాజమండ్రివారి "ఉపకర్తలో" రంగనాథం పాత్రధారి శ్రీ ఇ. సుబ్బారాయుడు

విలన్ గా ఎవరూ ఎన్నికకాలేదు.

రచన: "పావలా" రచయిత శ్రీ బి.ఎస్. కె. పాత్రో. దర్శకత్వం "పరిష్కృతి" దర్శకులు శ్రీ బమ్మెరపు వెంకటేశ్వరరావు రంగాలంకరణ: కె.వి. ఆర్. నటన సమాజ్య. విజయవాడ వారి "కోమలి" అలంకారకులు శ్రీ వెంకట్ రావులు; శ్రీనివాస కళాస్థలి. కొవ్వూరువారి "అంగారకుడు"లో పైలట్ పాత్రధారి చిరంజీవి ఎ. రాజా రమణి.

మూడు రోజులపాటు జరిగిన ఈ పోటీలకు శ్రీయుతులు శ్రీపాద అప్పి ఎల్లాపి సహదేవ మ్యూజికల్ కారావు పి.వి. వీరాదాయుడు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.

కార్యదర్శి శ్రీ పీలపాల సుబ్రహ్మణ్యం వందనసమర్పణం చేశారు

ఈ ఉత్సవాలను శ్రీ పోతుల వీరభద్రరావు ప్రారంభించారు వారి వరకు శ్రీకొండపల్లి రామకృష్ణరావు అధ్యక్షత వహించారు శ్రీ డి వి సుబ్బారావు స్వాగతం పలికారు.

సర్వశ్రీ కంచర్లమూర్తి శ్రీరాములు, వీర్యయాల వెంకట్రావు, కప్పగంతుల మల్లికార్జునరావు, మేడూరి సత్యనారాయణ (సత్యనటులు నాటక రంగాభివృద్ధికి చేసిన సూచనలు చేశారు రంగాభివృద్ధికి చేసిన సూచనలు చేస్తూ పలరో ప్రసంగించారు. కార్యదర్శి శ్రీ పీలపాల వందన సమర్పణం చేశారు

రెండవ రోజు టౌన్‌హాలు కళామందిరంలో పరిషత్తు వారు ప్రముఖ రంగస్థల నటి శ్రీమతి వై. రాజాదేవిని సన్మానించారు. శ్రీమతి కొడూరి లీలావతీదేవి సన్మాన పాత్రత్వం వహించారు

పరిషత్తు రాజమండ్రి బొల్షాహిక నాటక సమాజాల సమాజ్య "రాజా" ప్రెసిడెంటు శ్రీ రమణం శ్రీరాములు అధ్యక్షత వహిస్తూ, శ్రీమతి శాంతాదేవి నటనా చమత్కృతిని వైవుణ్యాన్ని శ్లాఘించారు.

సర్వశ్రీ [illegible] శ్రీపాద అప్పిఎల్లాపి కొండపల్లి భాస్కరరావు, ఎం. వి. వి. ఎస్ ఆర్. శర్మ పి ఎస్. భాస్కరరావు, కుమార్తి సర్వశుకులు మాట్లాడారు శ్రీ ఎస్. ఆర్ గాజుల వందన సమర్పణం చేశారు.

## బమ్మిడిగ్రామంలో 34 ఇండ్ల దగ్ధం

గుణుపూడు, జనవరి 3 — శ్రీకాకుళం జిల్లా [illegible] రావుపాలెం రెండుమైళ్ళలో వున్న బమ్మిడి గ్రామంలో గతనెల 30 వ తేదీ సాయంత్రం అదు గంటలకు తలమంటలు చెలరేగి సందర్భంగా అగ్నిప్రమాదం సంభవించి 34 ఇండ్లు దగ్ధమయాయి

## రఘుదేవపురంలో శ్రీ పెద్దు రి రామన్న కాలధర్మం

కాకినాడ జనవరి 3—తూర్పు గోదావరి జిల్లా ప్రముఖ కాంగ్రెసువాదులు పెద్దురి రామన్న (70) తమ స్వగ్రామం రఘుదేవపురంలో గత నెల 25 వ తేదీ రాత్రి హృద్రోగంవల్ల మరణించారు. ఆయనకు భార్య. ముగురు కుమారులు ముగ్గురు కుమార్తెలు వున్నారు

శ్రీ రామన్న సుమారు 35 సంవత్సరాల పాటు పంచాయతీ బోర్డు ప్రెసిడెంటుగా ఉన్నారు. తాలూకాబోర్డు సభ్యులుగా వ్యవహరించారు. సహకార రంగంలో అనేక పదవులను ఆయన నిర్వహించారు.

## రాజమండ్రిలో రెండు రోజుల పాటు సాగిన కళాపరిషత్తు పోటీల ఫలితాలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి జనవరి 3 — డాక్టరు గరికిపాటి రాజారావు కళా పరిషత్తు ద్వితీయ నాటక పోటీ ప్రదర్శనోత్సవాలు మొన్న బహుమతి ప్రదానోత్సవం సభతో జయప్రదంగా ముగిసాయి వరికు పరిషత్తు వైస్-ప్రెసిడెంట్ శ్రీ ఆర్. ఎస్. పటం అధ్యక్షత వహించారు

ఎరిషత్తు అధ్యక్షులు మునిసిపల్ కౌన్సిలర్ వైస్ చైర్మన్ శ్రీ పోతుల వీరభద్రరావు శ్రీ గిడుగు సీతారామాంజనేయులు పరిలో ప్రసంగించారు విజేతలకు బహుమతి ప్రదానం కళాపరిషత్ ఉపాధ్యక్షులు శ్రీ కోగంటి విశ్వేశ్వరరావు బహుమతి ప్రదానం చేశారు.

ఉత్తమ ప్రదర్శన: రజత సమాజ్య విజేతపట్టం వారి "పావలా",

ద్వితీయ ప్రదర్శన: శ్రీ వెంకటేశ్వర ఆర్ట్ థియేటర్సు. గుంటూరువారి "పరిష్కృతి", నటులు "పరిష్కృతి"లో రంగయ్య పాత్రధారి శ్రీ వి. వరసింహారావు. నటి: "పావలా"లో దేవుడమ్మ పాత్రధారి శ్రీమతి ఎన్. శ్యామల

నటులు- ద్వితీయ బహుమతి: ఇస్కాన్ ప్రొడక్షన్స్. ఎలూరువారి "నటన"లో రామయ్య పాత్రధారి శ్రీ అంపాటి ఉపేంద్ర గుప్త, నటి- ద్వితీయ బహుమతి: "నటన"లో లలిత పాత్రధారి శ్రీమతి ఎ. వి. లక్ష్మి

హాస్యనటుడు: శ్రీ కళాత్మోత్సవ సమాజ్య- రాజమండ్రివారి "ఉపకర్తలో" రంగనాథం పాత్రధారి శ్రీ ఇ. సుబ్బారాయుడు

విలన్ గా ఎవరూ ఎన్నికకాలేదు.

రచన: "పావలా" రచయిత శ్రీ బి.ఎస్. కె. పాత్రో. దర్శకత్వం "పరిష్కృతి" దర్శకులు శ్రీ బమ్మెరపు వెంకటేశ్వరరావు రంగాలంకరణ: కె.వి. ఆర్. నటన సమాజ్య. విజయవాడ వారి "కోమలి" అలంకారకులు శ్రీ వెంకట్ రావులు; శ్రీనివాస కళాస్థలి. కొవ్వూరువారి "అంగారకుడు"లో పైలట్ పాత్రధారి చిరంజీవి ఎ. రాజా రమణి.

మూడు రోజులపాటు జరిగిన ఈ పోటీలకు శ్రీయుతులు శ్రీపాద అప్పి ఎల్లాపి సహదేవ మ్యూజికల్ కారావు పి.వి. వీరాదాయుడు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.

కార్యదర్శి శ్రీ పీలపాల సుబ్రహ్మణ్యం వందనసమర్పణం చేశారు

ఈ ఉత్సవాలను శ్రీ పోతుల వీరభద్రరావు ప్రారంభించారు వారి వరకు శ్రీకొండపల్లి రామకృష్ణరావు అధ్యక్షత వహించారు శ్రీ డి వి సుబ్బారావు స్వాగతం పలికారు.

సర్వశ్రీ కంచర్లమూర్తి శ్రీరాములు, వీర్యయాల వెంకట్రావు, కప్పగంతుల మల్లికార్జునరావు, మేడూరి సత్యనారాయణ (సత్యనటులు నాటక రంగాభివృద్ధికి చేసిన సూచనలు చేస్తూ పలరో ప్రసంగించారు. కార్యదర్శి శ్రీ పీలపాల వందన సమర్పణం చేశారు

రెండవ రోజు టౌన్‌హాలు కళామందిరంలో పరిషత్తు వారు ప్రముఖ రంగస్థల నటి శ్రీమతి వై. రాజాదేవిని సన్మానించారు. శ్రీమతి కొడూరి లీలావతీదేవి సన్మాన పాత్రత్వం వహించారు

పరిషత్తు రాజమండ్రి బొల్షాహిక నాటక సమాజాల సమాజ్య "రాజా" ప్రెసిడెంటుగా శ్రీ రమణం శ్రీరాములు అధ్యక్షత వహిస్తూ, శ్రీమతి శాంతాదేవి నటనా చమత్కృతిని వైవుణ్యాన్ని శ్లాఘించారు.

సర్వశ్రీ [illegible] శ్రీపాద అప్పిఎల్లాపి కొండపల్లి భాస్కరరావు, ఎం. వి. వి. ఎస్ ఆర్. శర్మ పి ఎస్. భాస్కరరావు, కుమార్తి సర్వశుకులు మాట్లాడారు శ్రీ ఎస్. ఆర్ గాజుల వందన సమర్పణం చేశారు.

## సహకార గృహ నిర్మాణ సంఘం

### విజయనగరం బ్యాంకి ఉద్యోగులచే ఏర్పాటు

విజయనగరం జనవరి 3 — విజయనగరం కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకి ఉద్యోగుల సహకార నిర్మాణ సంస్థను జిల్లా కోఆపరేటివ్ ఆఫీసర్ విశాఖ కలెక్టరు ఎస్సెస్ ఆఫీస్టింగ్ సహకారం శ్రీ ఎన్. పెంకట నరసింహ మొన్న ప్రారంభోత్సవం చేశారు.

విజయనగరం డివిజనల్ కోఆపరేటివ్ ఆఫీసరు ఇటీవల ఈ సంస్థను సహకార సంస్థల శుభంక్రింద రిజిష్టరు చేశారు

బ్యాంకి ఉద్యోగుల సహకార గృహ నిర్మాణసంస్థ ప్రారంభోత్సవం సందర్భంగా జరిగిన సభకు సాధిక కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకి కార్యదర్శి శ్రీ ఎస్. రామరాజు అధ్యక్షత వహించారు

జిల్లా డివిజనల్ కోఆపరేటివ్ ఆఫీసర్లు బ్యాంకి ఉద్యోగుల సహకార గృహనిర్మాణ సంస్థకు శుభాకాంక్షలు అందచేస్తూ ఈసంస్థ ద్వారా జరిగే కృషికి తోడ్పడుతామని హామీ ఇచ్చారు. శ్రీయుత వి గోపాలకృష్ణ వందన సమర్పణ చేశారు

## భరతనాట్య ప్రదర్శన

ఉత్తర విశాఖ జిల్లా పోలీసు ఉద్యోగుల సంక్షేమనిధి సహకార్యార్థం ఈ నెల 27వ తేదీ రాత్రి ఇక్కడ మహారాణా కాలేజి ఆవరణలో ఏర్పాటైన కుమారి అమ్మాజీ భరతనాట్య ప్రదర్శనాన్ని రైల్వే పోలీసు విభాగం డి. జి శ్రీ ఎం. వి. నారాయణరావు (హైదరాబాదు) ప్రారంభిస్తూ. పోలీసు ఉద్యోగుల కర్తవ్య నిర్వహణను ప్రశంసించారు. పోలీసు సూపరింటెండెంటు శ్రీ డి. వి ఎస్. ఎస్. రామకృష్ణరావు ముఖ్య అతిథికి, పతకాలను బహుమతులు చేస్తారు ఈ ప్రదర్శనానికి హాజరైన ప్రముఖులలో పోలీసు ఉన్నతాధికారులు కూడుకు కలరు

భరతనాట్య ప్రదర్శనలో ప్రత్యేకతాయిద్య కారుడుగా శ్రీ టి. మూర్తి (రాయలీలం) శ్రీ ఎస్ శ్రీరామమూర్తి (మృదంగం) వున్నారు కుమారి కె. వరహాలు నేపథ్య గానం చేశారు అనంతరం ప్రొఫెసర్ హుసేన్ శ్రీమతి హుసేన్ మ్యూజిక్ ప్రదర్శనం కొనసాగింది

## లఘు పరిశ్రమల అభివృద్ధికి ప్రచారం

### రాష్ట్ర సంస్థ నిర్ణయం

హైదరాబాద్ జనవరి 3—రాయలసీమ తెలంగాణా ప్రాంతాలలో లఘు పరిశ్రమల అభివృద్ధికి 19 మంది 41 వ తేదీ నరకు హైదరాబాద్ నగరంలో పెద్దమ్మ ప్రచారం ప్రారంభించింది లఘు పరిశ్రమల అభివృద్ధి సంస్థ నిర్ణయించినట్లు రాష్ట్ర లఘు పరిశ్రమలశాఖ మంత్రి శ్రీ జి. వి వెంకన్న మొన్న చేసిన ఒకప్రకటనలో తెలియజేశారు.

ఆ ప్రాంతాలలో లఘు పరిశ్రమల అభివృద్ధికి కేంద్ర. రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించిన వివిధ సౌకర్యాలను స్థానిక ప్రజలకు తెలియజేయడం ఈ ప్రచార లక్ష్యంలో ఒక భాగమని మంత్రి చెప్పారు

## గొల్లపోలు మహిళా మండలి వార్షికోత్సవం

కాకినాడ, జనవరి 3 పిఠాపురం నందాయతీ సమితికి చెందిన గొల్లపోలు గ్రామంలోని సత్యవతీదేవి మహిళామండలి 10 వ వార్షికోత్సవం నూటివన్ అసెంబ్లీ డిస్ట్రిక్ట్ శ్రీమతి శకుంతలాలక్ష్మి అధ్యక్షతన గత నెల 30 న జరిగింది. శ్రీమతి లక్ష్మీ మాలాంధియ్య ఉత్సవ కార్యక్రమాలను ప్రారంభించారు. మహిళా మండలి సహాయ కార్యదర్శిని శ్రీమతి కే. వల్లి సంస్థ లక్ష్యాలను వివరించారు. జిల్లా మహిళా సంక్షేమం కాబోధికారిణి శ్రీమతి కె. మణిలాలాయి ప్రసంగించారు.

తొలుత మహిళామండలి అధ్యక్షురాలు శ్రీమతి శ్రీ కె. ప్రభావతి పలికులకు స్వాగతం చెప్పారు ఉపన్యాసాల అనంతరం తాన నృత్య నాటక ప్రదర్శనలు, మహిళా మండలి కార్యదర్శిని శ్రీమతి కొంతమూరి వీణక చేరి జరిగాయి. శ్రీమతి ఎ. భాస్కరమ్మ వందనసమర్పణ చేశారు.

## శిస్తుల, ఋణాల వసూళ్ళు నిలుపుదల

### మధిర సమితి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మధిర జనవరి 3— ఖమ్మంజిల్లా మధిర ప్రాంతం రైతులకు ఈ సంవత్సరం శిస్తరెమిషన్ ఇవ్వవలసిన అప్పులు ఋణాల వసూళ్ళను నిలుపుదలచేయవలసిన ప్రభుత్వాన్ని అధ్యర్థిస్తూ మొన్న స్థానిక నందాయతీసమితి తీర్మానించినది

సమితిలో పంటలు పూర్తిగా దెబ్బతిన్న కారణంగా, గత రెండు సంవత్సరాలలో తుపానులో వరదలతో అనేక రకాలుగా రైతులు నష్టపడిపోయిన కారణంగా సమితి ఈ విజ్ఞప్తి చేసినది

మధిర నందాయతీ సమితి సమావేశం సమితి ప్రెసిడెంటు శ్రీ బసవరాజు మధుసూదనరావు అధ్యక్షతన జరిగినది.

### బడ్జెటు

1970-71 బడ్జెటు రు 28,26 715 లు ఈ సమావేశంలో సరుగు ఆమోదించారు వి డి.ఓ. శ్రీ ఎస్. జగన్నాథరావు 1971 72 బడ్జెటు రు 19 47 205 లను సమావేశానికి సమర్పించారు

అందులో విద్యాశాఖకు రు 8 38 700లు, పోలీసు వెల్ఫేరుకు రు. 1,65 240లు, ఆరోగ్యం సాధుజ్యానికి రు 1,93 540లు, కమ్యూనిటీడెవలప్‌మెంటుకు రు 1,93 994లు పంచాయతీకు రు. 1 73,000లను కేటాయించారు

జిల్లాపరిషత్తు చైర్మన్ శ్రీ డి వీరయ్య, జిల్లా కోఆపరేటివ్ ఆఫీసరు శ్రీ కే ఎస్ స్వామి జిల్లావ్యవసాయ అభివృద్ధి అధికారి శ్రీ పి. సూర్యనారాయణ కూడా ఈ సమావేశానికి హాజరయారు.

## కోలంకి హైస్కూలు పూర్వ విద్యార్థుల సంఘ వార్షికోత్సవం

కాకినాడ, జనవరి 3 — ఇక్కడికి 20 మైళ్ళ దూరాన వున్న కోలంకగ్రామంలోని ఎస్. డి పి ఆర్ ఆర్ హైస్కూలు పూర్వవిద్యార్థుల సంఘ ప్రథమ వార్షికోత్సవం గత నెల 27 వ తేదీ కాకినాడలో పి ఐడి యస్ జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ పి సీతారామమూర్తి అధ్యక్షతన జరిగింది.

తొలుత పాఠశాల పూర్వ విద్యార్థి శ్రీ ఆర్. ఎకాంబరావు పతాకావిష్కరణ చేశారు పరరో కాకినాడ పి ఆర్. కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ జి వి కృష్ణమూర్తి రావు హైస్కూలు హెడ్మాస్టరు శ్రీ వి. వి గోపాలరావు, శ్రీ ఎం సూర్యప్రకాశ్ హైస్కూలు పూర్వ విద్యార్థుల సంఘ అధ్యక్షులు శ్రీ వి హెచ్ సూర్యనారాయణరాజు ప్రసంగించారు అనంతరం "కీర్తిశేషులు" నాటక ప్రదర్శనం జరిగింది.

## వేంపాడు పరపతి సంఘం పాలకవర్గ ఎన్నిక

వేంపాడు, జనవరి 3— విశాఖజిల్లా యలమంచిలి టాలూకా వేంపాడు విద్యుత్ సహకార పరపతి సంఘానికి ఇటీవల ఈ కింది సూచనసాంకేతపత్రాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు:

సర్వశ్రీ కర్నేనల్లి పరహారాజు (అధ్యక్షులు) పీరిపల్లి సూర్యనారాయణరాజు ఇందుమూరి రామమూర్తిరాజు, అయినంపూడి సత్యరాజు, బుద్ధరాజు వెంకట సత్యనారాయణ రాజు పోతంశెట్టి వెంకటస్వామి, గింజాల అప్పన్న, నాలూరి రామారావు.

## కర్నూలు : రవీంద్ర అవార్డు

కర్నూలు : రవీంద్ర అవార్డు అనోసి యేషన్ తమ పుట్టినరోజు సాంస్కృతిక కార్యక్రమాలు ఇటీవల ఇక్కడి జిల్లా పరిషత్తు హాలులో రెవెన్యూ డివిజనల్ ఆఫీసరు శ్రీ కె వెంకట శివయ్య అధ్యక్షతనజరిగాయి ముఖ్యఅతిథి డాక్టరు టి. వేణుగోపాలరావు వచ్చారు నటుడు శ్రీ పి జి. సత్యనారాయణకు సన్మానం చేశారు శ్రీ పరంజ్యోతి స్వాగతం పలికారు శ్రీ కృష్ణమూర్తి గారు వందన సమర్పణం చేశారు "స్వాగత" ఏకాంకికను ప్రదర్శించారు.

## సమితి స్థాయి సంఘం సమావేశానికి హాజరుకై అనుమతి

### ఒంగోలులో టీచర్ల విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

ఒంగోలు జనవరి 3— మొన్న ఒంగోలు నందాయతీసమితి అధ్యక్షులు శ్రీ పోతుల చెంచయ్యకు సమితి ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ (రిజిష్టర్డు) వారు వత్తమనంచేశారు.

ఫెడరేషన్ జిల్లా రాష్ట్ర సంఘం అధ్యక్షులు శ్రీ వై. పురుషోత్తం అధ్యక్షత వహించారు. కార్యవర్గం బహుకరించారు. శ్రీ ఎస్.ఎ. శేషయ్య సమావేశాన్ని సమర్పించారు.

ఉపాధ్యాయులనుంచి ఒక సభ్యుని సమితి స్థాయి సంఘం సమావేశానికి అనధికారికంగా హాజరవడానికి అనుమతి నివ్వాలని కోరారు.

డి. డి. ఓ. శ్రీ కోటేశ్వరరావు మాట్లాడుతూ సమితి తరపులో ప్రెసిడెంటుకు ఈ అధికారం ఇవ్వదని, దానిని పరిశీలించి అనుమతిని నివ్వగలరని జాగ్రత్తగా చేశారు.

### మహాసభ

ఒంగోలు నందాయతీసమితి ప్రాంతం ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ మహాసభ ఒంగోలు మునిసిపల్ హైస్కూల్ భవనంలో మొన్న ఒంగోలు నందాయతీసమితి ప్రెసిడెంటు శ్రీ పోతుల చెంచయ్య అధ్యక్షతన జరిగినది.

శ్రీ మైనంపాటి లక్ష్మీనారాయణ, శ్రీ బి.హెచ్. కోటేశ్వరరావు ఆంధ్రప్రదేశ్ టీచర్సు యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ శ్రీరామమూర్తి పరరో మాట్లాడారు.

శ్రీ ఎస్. వి. ఖాదర్ వందన సమర్పణం చేశారు.

### ఇండో - జి. డి. ఆర్. మైత్రీ మండలి శాఖ

ఒంగోలు, జనవరి 3— పట్టణంలోని కొందరు పెద్దలు చీమకుర్తి కళ్ళ అనుమతితో మొన్న సమావేశమై ఇండో జి. డి. ఆర్. మైత్రీ మండలి శాఖను ఏర్పాటు చేయడానికి తీర్మానించారు.

ఈ సందర్భంగా స్థానిక కళాశాల చరిత్రోపన్యాసకులు శ్రీ భద్రిరాజు శేషగిరిరావు మాట్లాడారు.

డాక్టర్ ఎం.వి.ఎల్ నరసింహారావు అధ్యక్షులు. శ్రీ పి. వి. రామస్వామి ఉపాధ్యక్షులు, శ్రీ భద్రిరాజు శేషగిరిరావు కార్యదర్శి, శ్రీ ఇ ఎస్. బ్రహ్మచారి ఉప కార్యదర్శి, శ్రీ ఇ పార్థసారథి అయ్యంగారు కోశాధికారి కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

### మంత్రికి స్వాగత పత్రం

ఒంగోలు జనవరి 3— మొన్న స్థానిక పొగాకు మార్కెటింగ్ సొసైటీలో ఆంధ్రప్రదేశ్ వాణిజ్య, ఎగుమతుల శాఖ మంత్రి శ్రీ పాములపాటి అంజిరెడ్డి ప్రసాదుకు స్వాగత పత్రాన్ని సమర్పించారు.

జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ డి. వి. రమణారెడ్డి వారికు అధ్యక్షత వహించారు. ఒంగోలు భూమి తనఖా బ్యాంకి అధ్యక్షులు శ్రీ దేవరపల్లి పోలిరెడ్డి పొగాకు ఉత్పత్తి దారులు, కార్మికుల సంఘం తరపున స్వాగత పత్రాన్ని సమర్పించారు.

మంత్రి సమాధానం చెబుతూ "టురాకో బోర్డు" ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం సమాలోచనలు చేస్తున్నదని. రెండు నెలలలో తుది నిర్ణయం తీసుకోగలరని ఆన్నారు అన్ని విషయాలను సమగ్రంగా పరిశీలించవచ్చునని చెప్పారు.

ఒంగోలు మునిసిపాలిటీ వారు ఆంధ్రప్రదేశ్ వాణిజ్య శాఖ మంత్రికి పురపాలక సంఘం తరపున స్వాగతపత్రాన్ని సమర్పించారు.

### "నిరోధ్" పక్షోత్సవాలు

ఒంగోలు జనవరి 3 — జిల్లాలో "నిరోధ్" పక్షోత్సవాలకు మొన్న ఆంధ్రప్రదేశ్ వాణిజ్య శాఖ మంత్రి శ్రీ పాములపాటి అంజిరెడ్డి ప్రసాదరావు జిల్లా పరిషత్తు సమావేశపు హాలులో ప్రారంభించారు.

ఒంగోలు జిల్లా కలెక్టరు శ్రీ పి. కె. దాస్ స్వామి నిధికి అధ్యక్షత వహించారు.

జిల్లా మెడికల్ డిప్యూటీ డైరెక్టరు శ్రీ సి నారాయణరావు స్వాగతం చెప్పారు.

జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ డి. వి. రమణారెడ్డి మాట్లాడుతూ ఆరోగ్య సంతానం నిమిత్తమవుతున్నారు.

హెడ్ క్వార్టర్సు హాస్పిటల్ మానేరింటెండెంట్ శ్రీ వి. ఎస్. వెంకట్రావు కూడా మాట్లాడినప్పుడు జిల్లా పొగాకు పొగాకు సంఘం వారు శ్రీ సూర్యారావు వందన సమర్పణ చేశారు

## గుడ్లభద్రంలో 40 ఇండ్లు దగ్ధం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఎలూరు, జనవరి 3— ఇక్కడికి అయిదు మైళ్ళదూరాన వున్నట్టుగా టాలూకా కరగడ గ్రామపు శివ్వు గుడి చిత్రగ్రామంలో అకస్మాత్తుగా రాత్రి 41 ఇండ్లు దగ్ధమైపోయాయి

ప్రమాదం జరిగిన ఇళ్ళలో ఉండుకున్

# క్రీడాభిరామం

వాలీబాల్ పోటీలు

## ఆంధ్ర మహిళల జట్టుకు జాతీయ ఛాంపియన్‌షిప్

### ఫైనల్ మ్యాచిలో పంజాబు జట్టుపై 15-3, 15-4, 15-7 స్కోరుతో విజయం

గౌహతి జనవరి 3—

జాతీయ వాలీబాల్ చాంపియన్‌షిప్ టోర్నమెంట్స్‌లో ఆంధ్ర ప్రదేశ్ మహిళలజట్టు మహిళల జాతీయ చాంపియన్‌షిప్‌ను గెలుచుకున్నది.

ఆంధ్రప్రదేశ్ జట్టు పంజాబు జట్టును ఓడించింది.

స్కోరు: 15.3, 15.4, 15.7.

పురుషుల చాంపియన్ షిప్‌ను పంజాబు జట్టు కిలెబెట్టుకున్నది.

ఏడు సర్వీసెస్ జట్టును 16.14, 8.15, 15.10, 15.13 స్కోరుతో ఓడించింది.

### 128 పరుగులకు ఆంధ్ర యూనివర్శిటీ జట్టు ఆలౌట్

విశాఖపట్టణం, జనవరి 3— ఇంటర్ యూనివర్శిటీ క్రికెట్ టోర్నమెంట్స్ సందర్భంగా మద్రాసు ఐ. ఐ. టి. జట్టుతో అడుతున్న ఆంధ్ర యూనివర్శిటీ జట్టు నిన్న మొదటి ఇన్నింగ్స్‌లో 128 పరుగులకి ఆలౌట్ అయింది. ఈ జట్టులోని రమణరావు ఒక్కడే బాగా బ్యాట్ చేయగలిగాడు. తాయన 66 పరుగులు చేశాడు. మంగళవారం 37 పరుగులకు నాలుగువికెట్లు తీసుకున్నాడు. నిన్న అట అయినదుకు మద్రాస్ ఐ. ఐ. టి. జట్టు తమ మొదటి ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్ల నష్టానికి 86 పరుగులు చేశాడు. రాంప్రసాద్ 28 పరుగులకి మూడు వికెట్లు తీసుకున్నాడు.

మైసూరు యూనివర్శిటీ జట్టుపై అడుతున్న మద్రాస్ జట్టుకు కృష్ణస్వామి 172 పరుగులు చేశాడు. హరిదాసు 86 పరుగులు చేశాడు. మద్రాస్ జట్టు 354 పరుగులకు అవుటయింది.

మొదటి ఇన్నింగ్స్‌లో 150 పరుగులకే అవుటయిన బనారస్ జట్టు, బెంగుళూరు జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 118 పరుగులకు అరు వికెట్లు పడిగొట్టాడు.

కర్ణాటక యూనివర్శిటీ మొదటి ఇన్నింగ్స్‌లో 239 పరుగులు చేసింది. జవాబుగా కేరళ యూనివర్శిటీ జట్టు రెండు వికెట్ల నష్టానికి 37 పరుగులు చేసింది.

### బాస్కెట్‌బాల్ పురుషుల స్టోటీలో రాజస్థాన్ గెలుపు

అగ్రా, జనవరి 3— జాతీయ బాస్కెట్ బాల్ పురుషుల చాంపియన్‌షిప్‌ను రాజస్థాన్ జట్టు గెలుచుకున్నది.

ఏడు మైనూరు జట్టును 100.78 స్కోరుతో ఓడించారు.

అట అర్ధభాగం పూర్తి అయేసరికి ఏడు 41.3 ఆధిక్యతలో వున్నారు.

### గుంటూరులో క్రికెట్ మ్యాచ్

విజయవాడ, జనవరి 3— ఏ హళ క్రికెట్ జట్టుకు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి X I జట్టుకు మధ్య గుంటూరులో ఈనెల 16, 17, 18 తేదీలలో మూడు రోజుల మ్యాచి జరుగుతుంది.

ముఖ్యమంత్రి X I జట్టుతో ఆడడానికి వెస్ట్‌ఇండీస్‌కు చెందిన భారతదేశంలోని ప్రముఖ అతిథిగాండ్రను ఆహ్వానించినట్లు ఆంధ్ర క్రికెట్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ పి. ఎస్. వెంకటేశ్వరరావు నిన్న ఒక పత్రికా ప్రకటనలో వెల్లడించారు.

జనవరి ఎనిమిదవ తేదీన జరగనుండే భారత కెప్టెన్, ముఖ్యమంత్రి జట్టులో ఆడడానికి అవకాశం కల్పించవలసిందిగా క్రికెట్ బోర్డును కోరినట్లు అయన తెలిపారు.

### ఫుట్‌బాల్ స్టేడియంలోని ప్రమాదం వివరాలు

గ్లాస్గో, జనవరి 3— నిన్న ఇక్కడి ఒక ఫుట్‌బాల్ స్టేడియంలో కప్పు పరిశీలించి 66 మంది మరణానికి కారణమైన సంఘటనలో ఇంకా ఎందరుగాయాలకు గురిఅయినట్లు తెలియవస్తున్నది.

బయటకు వెళ్ళే ద్వారంవద్ద కప్పు కూలినట్లు తెలుస్తున్నది. క్రిక్కిరిసిన ప్రేక్షకసమూహం ఒకరిపైన ఒకరు పడిపోయారని, మ్యాచ్ పూర్తికాగానే బయటకు వెళ్ళడానికి ప్రజలు ఒక్కసారిగా త్రోసుకురావడంతో ప్రమాదం జరిగిందని తెలుస్తున్నది.

### తొమ్మిది వికెట్లకు 336 పరుగులు

దులీప్‌ట్రోఫీ మ్యాచ్‌లో దక్షిణమండలం స్కోరు

బొంబాయి, జనవరి 3— ఇక్కడ జరుగుతున్న దులీప్ ట్రోఫీ సెమిఫైనల్స్ మ్యాచిలో రెండవ రోజు లంచ్‌వేళకు దక్షిణమండలం

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2
Editor
Narla Venkateswara Rao.

## "జాతీయ సమైక్యతకై రచయితలు కృషి చేయాలి"

### రచయితల సదస్సులో ఆంధ్ర విద్యామంత్రి ఉద్ఘాటన

మద్రాసు, జనవరి 3 — సమస్త భాషా సౌరవ్యతాలలోవున్న విస్తృతంలోని ఎక్కువ రచయితలు తమ రచనల ద్వారా వెలువరించాలని, ద్వితీయ రచయితల సదస్సుకు ప్రారంభోత్సవంచేస్తూ తమిళనాడు విద్యామంత్రి శ్రీ నెడుంజెళియన్ అన్నారు.

జాతీయ గ్రంథమండలి ఆధ్వర్యాన ఏర్పాటుచేయబడిన ఈ సదస్సులో అయన ప్రసంగిస్తూ, ప్రజలను ఐక్యపరచే ఇహత్తరసాధనం భాషయని, అయితే, ఈ మహత్తర శక్తిని ప్రజలలో వీరికలు సృష్టించడానికి కూడా కొన్ని సందర్భాలలో వుపయోగిస్తున్నారని అన్నారు. తమ భాషను తాము ప్రేమించడం సద్గుణమే. అయితే ఈ ప్రేమ, పిడివాదంగా, అంధ విశ్వాసంగా మాత్రం పరిణమించరాదు. అంధ విశ్వాసానికి, మాతృభాషపై అనురాగానికి మధ్యవున్న తేడాను గుర్తించి, రచయితలు తమ సాహితీ వ్యవసాయాన్ని కొనసాగించాలని అయన హితవు పలికారు.

మన దేశంలో వివిధమైన భావజాలున్నప్పటికి, అవి అందించే సందేశం మాత్రం ఒకటేనని అయన ఉదాటించారు.

సకలకళలకు కర్తృస్థానమైన ప్రయోజన మున్నదే, రచనలకు కూడా ప్రత్యేకమైన ప్రయోజన ముండాలని అయన పేర్కొన్నారు.

సదస్సుకు అధ్యక్షత వహించిన ఆంధ్ర విద్యా మంత్రి శ్రీ సరిసింహారావు మాట్లాడుతూ, జాతీయసమైక్యతను ఒక అడుగు ముందుకు తీసుకు వెళ్ళడానికి రచయితలు కృషి చేయాలని అన్నారు.

జాతీయ గ్రంథ మండలి కార్యదర్శి శ్రీ కె. ఎస్. దుగల్ మాట్లాడుతూ, మండలి ఈ విధమైన సదస్సులను రెగ్యులర్‌గా ఏర్పాటుచేస్తుందని అన్నారు.

అయిదురోజులపాటు జరుగనున్న ఈ సదస్సుకు తమిళం, తెలుగు, ఉర్దు, గుజరాతీ భాషలకు చెందిన 25 మంది ప్రతినిధులు హాజరైనారు.

## ప్రొద్దుటూరు సక్సెలైట్ కేసులో 31 మందిపై చార్జిషీట్

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

ఇందరు, జనవరి 3—గుడిదాడ పోలీస్ ఇన్‌స్పెక్టర్ ప్రొద్దుటూరు సక్సెలైట్ దోపిడి హత్యకేసుకు సంబంధించిఇటి నేరారోపణల పత్రాన్ని కైకలూరు జ్యూడిషియల్ మజిస్ట్రేటు కోర్టులో ఇటీవల దాఖలు చేశారు.

ఇండియన్ పీనల్ కోడ్ 120-బి, 147, 148, 149, 34, 449, 457, 460, 395, 396, 440, 302, 412 సెక్షన్ల క్రింద 31 మంది నిందితులపై నేరారోపణలు చేశారు.

ప్రాసిక్యూషన్ వారి కథనం ప్రకారం మద్దాయిలందరు, తక్షణమైన ప్రయోజనాన్ని మావో విధానాలద్వారా సాధించడం ప్రధాన లక్ష్యంగా వున్నారు. పెద్ద

(మిగతా 8 వ కాలంలో)

## వామపక్షాలకు శ్రీ ఎస్.ఎం. బెనర్జీ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జనవరి 3— పాత కాంగ్రెసు, జనసంఘం, స్వతంత్ర పార్టీల సంయుక్తసమ ప్రతిపక్షమైనందుకు వామపక్షాలన్నీ కనీస కార్యక్రమంపై సమైక్యంగా పోటీ చేయాలని రిద్దుఅయిన తరువాతనే కమ్యూనిస్టు పక్షనేత శ్రీ ఎస్. ఎం. బెనర్జీ నేడు విజ్ఞప్తి చేశారు.

మితవాద శక్తుల సంఘటనవల్ల ఉత్పన్నమైన ప్రమాదాన్ని గుర్తించి పార్టీ రాజకీయాలకు అతీతంగా, వామపక్షం సహకారంతో ఆ సంఘటనను ప్రతిఘటించాలని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధికి అయన విజ్ఞప్తి చేశారు.

## ఆకాశవాణి

### మంగళవారం జనవరి 5

#### విజయవాడ

ఉ॥ 7.15 వందస్కృత కార్యక్రమం బోధనంపవు — ప్రసంగం వై. వి. సుబ్బారావు 8.31 వేడుల సుబ్బలక్ష్మి వయోలిన్. మ॥ 11 45 భక్తిరంగిణి 12 05 వందిత ఓంకారనాథ్ ఠాగోర్, ఎస్. ఎస. రవీన్ శంకర్, సా॥ 7.15 కొబ్బరితోటలు,పన్నరక్షణ చర్యలు — ప్రసంగం. 9.15 లలిత సంగీతం.

#### హైదరాబాద్ — ఎ

సా॥ 6.30 వచనేంలో, వత్తిసాగు-మేలు రకం వంగడాలు పరిచయం. 7.30 రాగామృతభవం: కాంభోజి (3) వచ్చెణ: మందార జగన్నాథరావు 8.01 రిదయస్త్రం, 8.30 మిడుకూరి పాటలు 9.15 కర్ణాటక సంగీతం.

#### హైదరాబాద్ — బి

ఉ॥ 8.15 స్త్రీయకవిత. సా॥ 5.30 హిందూస్థానీ సంగీతం, 6.00 కథాంశ కార్యక్రమం, 6.30 లలిత సంగీతం 7.30 క్రీడారంగ సమీక్ష.

#### మద్రాస్ — ఎ

ఉ॥ 6.35 దాసుంవెరి, ఎం. ఎం. పరమశివానందం

6.45 సంగీతామృతం, కె. వి. సుబ్బరాయ 7.30 ఎం. ఎస్. బాలసుబ్రహ్మణ్యం కర్ణ. 9.15 జానపద్య కచేరి 9.30 ఎన్. వెంకటరి; వీణ 10.00 సుబ్బలక్ష్మి సుబ్రహ్మణ్యం, సా: 5.45 ఆర్. భారతి, ఎం. ఆర్. కృష్ణమూర్తి 8.15 లలితా సుబ్రహ్మణ్యం 8.45 ఆంగ్ల ప్రసంగం. 9.15 టి. ఎస్. మరియా నందం.

#### మద్రాస్ — బి

ఉ॥ 7 15 కె. వీరమణి. సా॥ 6.30 ప్రసంగం జానపదగేయాలు. 8.25 ఇతర ప్రాంత సంగీతం, 9.30 పాశ్చాత్యసంగీతం

## దేశ సమస్యల పరిష్కారానికి తోడ్పడే సృజనాత్మక కృషి

### శాస్త్రవేత్తలు నిర్వహించాలని బెంగుళూరు సమావేశంలో శ్రీమతి గాంధి సూచన

బెంగుళూరు, జనవరి 3—

దేశంలోని పెక్కు సమస్యలకు పరిష్కారాలను అన్వేషించే నిమిత్తం శాస్త్రవేత్తలు విశ్వాసపూరిత వాతావరణం కల్పించి, సృజనాత్మక కృషి జరపాలని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి సూచించారు.

ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ 58 వ వార్షిక సమావేశాలను ప్రారంభిస్తూ వాస్తవాలపట్ల గౌరవ దృష్టిని, పరిశోధనలో పెంపొందించే బాధ్యతలను శాస్త్రవేత్తలు తమ భుజస్కంధాలపై వేసుకోవాలని అమె అన్నారు.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి హోయసల కాలేజీలో ఇండియన్సందున అమె ప్రసంగాన్ని మైసూర్ గవర్నర్ శ్రీ ధర్మవీర చదివారు.

శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులు, మానవ శక్తిని ప్రకృతి సంపదను మానవ సంక్షేమంకోసం అత్యధిక ప్రయోజనాలను సాధించడానికి వీలుగా ఉపయోగించడానికి కృషి చయాలని అమె అన్నారు. ప్రజల జీవన పరిస్థితులను పెంపొందించడంకోసం శాస్త్రవేత్తలు తమ కృషిని కేంద్రీకృతం చేయాలని అమె పేర్కొన్నారు.

భౌతికావసరాలను తీర్చుకొనడానికి చేసే ప్రయత్నాలలో ప్రజలు మానవ విలువలను విస్మరించకుండా కాపాడే నిమిత్తం సరికొత్త మార్గాన్ని కనుగొనవలసిన అవసరం ఈనాడు శాస్త్రవేత్తలకు గొప్ప సవాలుగా వున్నదని ప్రధాని అన్నారు.

భారత దేశంలో సాంకేతిక విజ్ఞానానికి సంబంధించిన పరిశోధన విధానాన్ని అవలంబించి, శాస్త్ర విజ్ఞానంపై మౌలిక అధిపత్యం నిలచే పద్ధతిని రూపొందించాలని అమె నిర్దేశించారు.

అదుపక సమాజంలోని క్రమశిక్షణ జీవన విధానం విభిన్న వ్యక్తుల వికాసానికి, మానవశక్తుల వికసితకు తోడ్పడే విధంగా వుండాలని అమె అన్నారు.

సత్యాన్వేషణ, వాస్తవ దృష్టి విజ్ఞాన శాస్త్రం ప్రధాన విలువలు కావాలని అమె అన్నారు.

### "వ్యవసాయశాస్త్ర అభివృద్ధికి కృషి:

వ్యవసాయశాస్త్ర అభివృద్ధికి కృషి జరగాలని ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ ఈ సంవత్సరం అధ్యక్షులు శ్రీ బి. పి. పాలీ విజ్ఞప్తి చేశారు.

వ్యవసాయశాస్త్ర అభివృద్ధికి తగిన పథకాలలో సమన్వయకృషి జరగాలని తగినంత మేర ప్రదుల కేటాయింపు జరగాలని అయన నూచించారు.

వ్యవసాయ శాస్త్రానికి సంబంధించిన వివిధ రంగాలలో అపూర్వ ప్రగతి సాధనకు అవకాశాలున్నాయని అయన చెప్పారు.

భారత వ్యవసాయ పరిశోధన మండలి డైరెక్టర్ జనరల్ అయిన డాక్టరు పాలీ

## నాగార్జునసాగర్‌లో బాలల అంతర్జాతీయ వేసవి శిబిరం

హైదరాబాద్, జనవరి 3— నాగార్జున సాగర్‌లోని నెహ్రూ విహార్‌వద్ద, బాలల అంతర్జాతీయ వేసవి శిబిరం డిసెంబర్ 27 నుంచి జనవరి 23 వరకు నిర్వహిస్తున్నారు.

జపాన్, స్వీడన్, డెన్మార్క్, భారత దేశానికి చెందిన వివిధ రాష్ట్రాలనుంచి వచ్చిన బాలలు ఈ శిబిరానికి హాజరయ్యారు.

ప్రసంగం నలుమూలలనుంచి వచ్చిన ఈ బాలల శిబిరం, అనందంతో కళకళలాడుతోంది.

## వాడరేవువద్ద ఫిషింగ్ హార్బర్

### ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి శ్రీ ప్రగడ కోటయ్య విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 3— ఓడరేవు వద్ద ఫిషింగ్ హార్బర్ నిర్మించాలని రాష్ట్ర శాసన సభ్యుడు శ్రీ ప్రగడ కోటయ్య రాష్ట్ర ఆహార వ్యవసాయ శాఖ కార్యదర్శిని కోరారు.

వాడరేవు తీరంలోవున్న పెద్దలగ్రామంలో 5 వసిద్ధున్న పేద కుటుంబాలకు రోడ్డు రవాణా పౌకర్యాలు కల్పించడానికి పెదకళ్ళపల్లినుంచి వాడరేవుకు ఒక రోడ్డును పంచికళ్ళపల్లినుంచి మోటుపల్లికి మరో ఒకరోడ్డును నిర్మించాలని, మొదటి రోడ్డును సవ్వమొగిలి, విజయలక్ష్మీపురం గ్రామాలమీదుగా నిర్మించాలని శ్రీ కోటయ్య సూచించారు. ఈ రోడ్డు నిర్మితమయితే చేపల వ్యాపారంతో జీవిస్తున్న పెద్దలగ్రామ కుటుంబాలవారికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్న అభిప్రాయాన్ని అయన వ్యక్తం చేశారు. ఈ ప్రతిపాదనలు గత రెండు సంవత్సరాలుగా ప్రభుత్వం పరిశీలనలో వున్నాయనివిని అమలుకు తగుకార్యక్రమాలు కొనసాగుతున్నాయని అధికారులు ఇచ్చిన హామీలు ఇంకా కార్యరూపం దాల్చనట్లు శ్రీ ప్రగడ కోటయ్య రాష్ట్ర ప్రభుత్వ ఆహార వ్యవసాయ శాఖ కార్యదర్శి దృష్టికి తెచ్చారు.

## ఆలయగోపురం పై నుంచి పడి బాలుని దుర్మరణం

తిరుకలికుంద్రం, జనవరి 3— స్థానిక దేవగిరీశ్వర ఆలయగోపురంపై నుంచి ప్రమాదవశాత్తు క్రిందపడిన 15 సంవత్సరాల విద్యార్థి మరణించాడు.

అదుపెల్ల పరీక్షలకు చదువుకొంటున్న యీ విద్యార్థిని, ప్రమాదం జరగకనే చెంగల్‌పట్టు అసుపత్రికి తీసుకొని వెళ్ళారు. అక్కడ అతడు మరణించాడు

## లఘు పరిశ్రమల స్థాపనకై టెక్నోక్రాట్లకు ధన సహాయం

### లఘు పరిశ్రమల మంత్రి శ్రీ వెంకన్న వెల్లడి

హైదరాబాద్, జనవరి 3—

లఘు పరిశ్రమలను స్థాపించడానికి పది లేక అంతకన్న ఎక్కువ మంది టెక్నోక్రాట్లు ముందుకువస్తే, పారిశ్రామిక ఎస్టేట్లులేని జిల్లాలలో వాటిని స్థాపించడానికి ప్రభుత్వం అవసరమైన ఆర్థిక సహాయాన్ని చేస్తుందని లఘు పరిశ్రమల మంత్రి శ్రీ వెంకన్న తెలియజేశారు.

లఘు పరిశ్రమల సర్వీస్ సంస్థవారు ఏర్పాటు చేసిన యువక ఇంజినీర్లకు శిక్షణ జరగుతున్న సమావేశంలో అయన ప్రసంగిస్తూ, జాతీయం చేయబడిన బ్యాంకులు, పరపతి సౌకర్యాలను కలుగజేయడానికి ఒక పథకాన్ని రూపొందిస్తున్నాయని, టెక్నోక్రాట్లు, నిరుద్యోగులైన ఇంజినీర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అయన సూచించారు.

ఉద్యోగ మనస్తత్వంగల వద్ద తద్రులను తయారు చేస్తున్న నేటి విద్యా విధానంలో మార్పురావాలని, నేడు వ్యవసాయ-పరిశ్రమలను నెలకొల్పడానికి అవకాశాలున్నాయని అయన వెల్లడించారు.

ఆంధ్రప్రదేశ్ లఘు పరిశ్రమల అభివృద్ధి మండలి అధ్యక్షులు, శ్రీ ఏ. మాధవ రెడ్డి మాట్లాడుతూ, తమ మండలి టెక్నోక్రాట్లకు అన్ని విధాల తోడ్పడుతుందని అన్నారు.

రాష్ట్ర పరిశ్రమల శాఖ డైరెక్టరు శ్రీ నరేంద్ర లూథర సమావేశంలో ప్రసంగిస్తూ, నేడు దేశంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగావుందని ఉద్యోగార్థులకు సమకూర్చే విద్యావిధానం అందుకు జరుగకపోతే, దేశంలో ఆర్థిక ప్రగతిని సాధించడం అసాధ్యమని అన్నారు.

శ్రీ జి. ఎస్. మూర్తి సమావేశంలో మాట్లాడారు.

## గుడ్లవల్లేరు భూమి తనఖా బ్యాంకు ఆదర్శ కృషి

### రజతోత్సవ సభలో పలువురి ప్రశంస

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) ఇందరు, జనవరి 3—

ఆంధ్రప్రదేశ్‌కు ప్రపంచ బ్యాంకు భూమి తనఖా బ్యాంకుల ద్వారా 34 కోట్ల రూపాయల ఋణాన్ని మంజూరు చేయడానికి అంగీకరించినట్లు, 1500 ట్రాక్టర్లను కేటాయించినట్లు రాష్ట్ర, కేంద్ర సహకార భూమి తనఖా బ్యాంకు మేనేజింగ్ డైరెక్టరు శ్రీ ఎస్. వి. హెచ్. రజ్వీ వెల్లడించారు.

గుడ్లవల్లేరు కోపరేటివు భూమి తనఖా బ్యాంకు రజతోత్సవం నిన్న పాయంత్రం అతి వైభవంగా జరిగినది. సభలను ప్రారంభిస్తూ ఆంధ్రప్రదేశ్ కేంద్ర సహకార భూమి తనఖా బ్యాంకు మేనేజింగ్ డైరెక్టరు శ్రీ ఎస్. వి. హెచ్. రజ్వీ పై విధంగా వెల్లడించారు.

రాష్ట్రంలోని భూమి తనఖా బ్యాంకులు ఒక లక్ష క్యాష్ క్రెడిటను తమవద్ద వుంచుకొని రైతులకు అవసరంలేకుండా ఋణాలు మంజూరు చేయడానికి అవకాశం కల్పించామని, ఇంతవరకు మూడువేల రూపాయలకు మించిన ఋణాలు మంజూరుకు కేంద్ర బ్యాంకు అనుమతి కావలసి వుండేది. కాని ఇప్పుడు పదివేల రూపాయల వరకు అయా బ్యాంకుల పాలకవర్గమే ఋణాలు మంజూరు చేసే అధికారం అప్పగించడం జరిగిందని శ్రీ రజ్వీ అన్నారు.

ట్రాక్టర్ల కొనుగోలుకు 25,000 నుంచి 40,000 రూపాయలను, వాటిని తవ్వకం చేసుకొనేందుకు 15 నేల నుంచి 24 నేల వరకు గరిష్ఠ పరిమితిని పెంచినట్లు, కొత్త పరిశ్రమ అభివృద్ధికి రైతులకు రిసీవరేబుల్స్ కొనుగోలుకు కూడా అప్పులు మంజూరుచేయ అనుమతించవలసినదిగా రిజర్వు బ్యాంకుకు ప్రతిపాదనలు పంపబడ్డాయని శ్రీ రజ్వీ తెలియజేశారు.

గుడ్లవల్లేరు భూమి తనఖా బ్యాంకు రజతోత్సవ సందర్భంగా కృషీవులైన పరిషత్తు అధ్యక్షులు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు అధ్యక్షత వహిస్తూ ఈ బ్యాంకు 1925 లో శ్రీ గుడ్లవల్లేరి వెంకటరత్నం ప్రతిమ అధ్యక్షులుగా స్థాపించబడి 30 సంవత్సరాలుగా శ్రీ అడుసుమిల్లి అళ్ళనారాయణ చౌదరి అధ్యక్షతను ఆశించిన మేరకు అభివృద్ధి చెందినదని ప్రశంసించారు.

శ్రీ కోటేశ్వరరావు సభా ప్రారంభంలో జాతీయ పతాకము ఆవిష్కరించి శ్రీ అడుసుమిల్లి అళ్ళనారాయణ చౌదరి తైలవర్ణ చిత్రమును ఆవిష్కరించారు. గుడివాడ సమితి అధ్యక్షులు శ్రీ అడుసుమిల్లి వెంకట సుబ్రహ్మణ్యం సహకార పతాకము ఆవిష్కరించారు.

తొలత బ్యాంకు మాజీ అధ్యక్షులు శ్రీ యు. కృష్ణమూర్తి స్వాగతం చెప్పారు. బ్యాంకు పరిపాలనాధికారి శ్రీ యు. ఎస్. వి. పిటుంబరావు పెద్దలు పంపిన సందేశాలను చదివి వినిపించారు. చదువు కవి శ్రీ కాకాని సరసింహారావు తాము వ్రాసిన పద్యాలను చదివారు.

రజతోత్సవాల సందర్భంగా బ్యాంకు కార్యదర్శిగా వ్యవహరించిన శ్రీ వెంకటేశ్వరావు, శ్రీ కాకాని సరసింహారావులకు సన్మానాలు జరిగాయి. శ్రీ అడుసుమిల్లి అళ్ళనారాయణ చౌదరికి వీడ్కోలు సన్మానం జరిగినది.

ఈ బ్యాంకు భారతదేశంలో మొదటి మొదటి స్థానంలోనికి ప్రభుత్వ సహాయం లేకుండా ప్రజా సహాయంతో నిర్వహించబడి నేటికి 52 లక్షల వ్యాపారం చేసినదని, 1931 లో అర్థిక మాంద్యం ఏర్పడినప్పుడు ఈ బ్యాంకు గుడివాడ తాలూకా రైతులకు అప్పులు ఇచ్చిన ఆదిక్యతను నిలబెట్టుకున్నదని సహకారం అనే పదాన్ని ఈ బ్యాంకు సార్థకం చేసిందని పరిధ్యక్షులు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు కొనియాడారు.

శ్రీయుతులు అడుసుమిల్లి అళ్ళనారాయణ చౌదరి, డాక్టరు బాలరేవు జగన్నాథ, డాక్టరు గుడ్లవల్లేటి లక్ష్మణరావు పి. వీరయ్య చౌదరి, సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రారు ఎం. కృష్ణమూర్తి ఎత్తిళ్ళకుడి బ్యాంకు పాలించిన ప్రగతిని ప్రశంసించారు.

1910 సంవత్సరానికి ఈ బ్యాంకు ఉత్తమ ఆదర్శ బ్యాంకుగా రాష్ట్ర స్థాయిలో ఎన్నిక కావడి వెండి పీఠము, 500 రూపాయల నగదు బహుమతిని స్వీకరించినది.

రజతోత్సవాల సందర్భంగా ఏర్పాటుకి అధ్యక్షుడు ఇంక్రిమెంటును ఇస్తున్నట్టు ప్రకటించారు.

శ్రీ యు. కృష్ణమూర్తి వందన సమర్పణ చేశారు.

హనివాడి పిద్దేంద్ర కళాక్షేత్రం వారు "త్రిపురార మదనం" నృత్య రూపకమును ప్రదర్శించారు.

(3వ కాలం తరువాయి)

దూస్తాములను, వడ్డీ వ్యాపారులను దోపిడీ చేయడం వారి కృత్యక్రమాలలో ఒకటి. నిందితులలో 28 మంది 1970 ఎప్రిల్‌లో 26 తేదీ రాత్రి పొద్దుటూరు గ్రామంలో ధనవంతుడైన శ్రీ కొడుంటి అప్పయ్య శాస్త్రి ఇంటిపై అయుధాలతో దాడిచేసి, యిద్దరి మరణానికి 10 వేల రూపాయల సొమ్మును అపహరించారు. అయిదువేల రూపాయల విలువగల ఆస్తిని నష్టపరచారు మావో విధానాలు చేస్తూ గ్రామస్థులను బెదిరించి వారిపోయారు. శ్రీ అప్పయ్య శాస్త్రిని పైకలూరు ఆస్పత్రికి తీసుకు వెళ్ళగా అప్పటికే అయిన మరణించారు.

ఈ సందర్భంగా ప్రత్యేకంగా విచారణలైన అధికారుల సహాయంతో గుడివాడ పోలీసు ఇన్‌స్పెక్టరు ఈ కేసును దర్యాప్తు చేశారు. 27 మందిని పోలీసులు ఇంతవరకు అరెస్టుచేశారు. ఇంకా నలుగురు అరెస్టు కావలసి వున్నది.

హత్యతో సంబంధం కలిగిన ముగ్గురు పోలీసులకు సస్పెన్షన్‌లో మరణించారు.

మొత్తం 88మందిని సాక్షులుగా చూపించారు.